జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451

సంపుటి 15 సంచిక 228 విశాఖపట్నం | బుధవారం 04 మే 2022 | 8 పేజీలు | వెల : 5.00



# వన్స్‌మోర్ మోడీ

## 2024 బిజెపి ఎన్నికల ప్రచార నినాదం..!

బెర్లిన్: ప్రవాస భారతీయులను ఉద్దేశించి దాదాపు గంటపాటు కొనసాగిన ప్రధాని మోడీ ప్రసంగంలో 'భారత్ మాతాకీ జై', ' 2024లో వన్స్‌మోర్ మోడీ' నినాదాలు మార్మోగాయి. ప్రముఖంగా వన్స్‌మోర్ మోడీ ఇన్ 2024 నినాదం ఎక్కువగా వినిపించింది. దీంతో వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో బీజేపీ ప్రధాన ప్రచార నినాదం 'వన్స్‌మోర్ మోడీ ఇన్ 2024' కాబోతోందా అని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

జర్మనీ పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అక్కడి ప్రవాస భారతీయులని ఉద్దేశించి థియేటర్ అమ్ పోస్ట్‌డేమర్ ప్లాట్జ్‌లో ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ పురోగమనానికి తోడ్పడాలని ప్రవాస భారతీయులను ఆయన కోరారు. వేగవంతమైన అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం అవశ్యమని యువ, కలల భారతం నిర్ణయించింది. అందుకే బటన్ నొక్కడం(ఎన్నికలు ఉద్దేశించి) ద్వారా మూడు దశాబ్దాల అస్థిరతకు ముగింపుపలికారని కాంగ్రెస్‌పార్టీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. డిజిటల్ పేమెంట్ సిస్టమ్ విజయవంతంగా ఉపయోగిస్తున్నామని ప్రధాని మోడీ ప్రస్తావించారు. రియల్ టైం డిజిటల్ పేమెంట్స్ వరల్డ్‌లో భారత్ వాటా 40 శాతానికిపైగానే ఉందన్నారు. డిజిటల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు వేస్తున్నామన్నారు. లబ్దిదారుడికి రూ.1 పంపిస్తే కేవలం 15 పైసలే చేరుతుందని ఇకపై ఏ ప్రధానమంత్రి విచారించాల్సిన అవసరం లేదని మోడీ అన్నారు. ఇచ్చిన చేతితోనే 85 పైసలు(మిగతా 2లో..)

## ముస్లిం సోదరులకు జగన్ 'ఈద్ ముబారక్'



అమరావతి: ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్.జగన్ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి అన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని పేర్కొన్నారు. క్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం, పేదలకు తోడ్పడటం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని ఆయన చెప్పారు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని సీఎం జగన్ తెలిపారు.

## మండుటెండలతో జాగ్రత్త..

### కేంద్రం హెచ్చరిక



ఢిల్లీ: దేశంలో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌కు చేరాయి. సాధారణం కంటే 6 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నట్లు సమాచారం అందుతోంది. అందువల్ల వేడి కారణంగా తలెత్తే అనారోగ్యాల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. వైద్య ఆరోగ్య శాఖ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సీడీసీ) ఏప్రిల్‌లో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వర్తమానం పంపింది. అందువల్ల ఉష్ణోగ్రతల కారణంగా ఎదురయ్యే అనారోగ్యాలకు సంబంధించిన జాతీయ కార్యాచరణ (నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ హీట్ రిలేటెడ్ ఇల్‌నెస్)లోని అంశాలపై ప్రచారం చేయాలి. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రాం (ఐడీఎస్‌పీ) కింద వేడి సంబంధ అనారోగ్యాలపై నిఘా ఉంచండి" అని అందులో పేర్కొన్నారు. ఈ వేసవిలో సాధారణం కంటే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ అన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు.

## నినాదాలకే కేసులు పెట్టడం ప్రభుత్వ దిగజారుడుతనం: చంద్రబాబు



ఒంగోలు : ఒంగోలులో 17 మంది మహిళలపై అట్రాసిటీ కేసును టీడీపీ అధినేత చంద్రబాబు ఖండించారు. నినాదాలకే కేసులు పెట్టడం ప్రభుత్వ దిగజారుడుతనమన్నారు. మహిళా నేతలపై కేసులు పెట్టడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మహిళకు భరోసా ఇవ్వాలంటూ మంత్రి కాన్వాయ్ దగ్గర నినాదాలు చేయడం నేరమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. మహిళలు నినాదాలు చేయడం నేరం అన్నట్లు కేసులు పెట్టారన్నారు. మహిళలపై దాడులను అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. తప్పుడు కేసులతో ప్రభుత్వం గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. అత్యాచార మహిళ పేరు ఫిర్యాదు కాపీలో రాసి బహిర్గతం చేశారన్నారు. వైసీపీ నేతలు ఇంతకంటే గొప్పగా స్పందిస్తారని అశించడం తప్పేనేమోనన్నారు. మహిళలపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## గోదావరిలో ఇద్దరు యువతుల గల్లంతు



ఆత్రేయపురం: గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతైన ఘటన ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంకలో చోటు చేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ముగ్గురు గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు ఒకరిని రక్షించగా.. మిగిలిన ఇద్దరి కోసం గాలిస్తున్నారు. గల్లంతైనవారు రాజ్యలక్ష్మీ (22), శ్రీదేవి (23)గా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## చందనోత్సవం సందర్భంగా సింహాద్రి అప్పన్నకి పట్టువస్త్రాలు



సింహాచలం: తిరుమల తిరుపతి దేవస్థానం తరపున చైర్మన్ వై వి సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత.. టీటీడీ జేఈఓ ధర్మారెడ్డి .. అర్చక పరివారం సింహాద్రి నాథుడు చందనోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించారు..రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి,ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణగారు పట్టు వస్త్రాలు సమర్పించారు.. విశాఖ శారదా పీఠాధిపతి లతోపాటు పలువురు మంత్రులు. ఇతర ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున, ఆలయ ఈవో ఎంవీ సూర్య కళ ,పోలీస్ అధికారులు . ట్రస్ట్ సభ్యులు.. దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆలయ అధికారులు విశేషంగా సేవలందించారు.

## ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని అధికారికంగా ప్రకటించనున్న పుతిన్

వాషింగ్టన్: ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ ఆక్రమణను అధికారికంగా ప్రకటించనున్నారు. మే 9వ తేదీలోగా ఉక్రెయిన్‌పై అధికారికంగా పుతిన్ యుద్ధం ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ వెల్లడించింది. ఈ చర్యలో భాగంగా రష్యా తన పూర్తి సైన్యాన్ని ఉక్రెయిన్ భూభాగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది. మే 9వ తేదీన విక్టరీ డేను రష్యా జరుపుకుంటోంది. 1945లో ఆ రోజున నాజీలను రష్యా ఓడించింది. ఆ రోజున ఉక్రెయిన్‌లో సాధించిన సైనిక చర్య ఫలితాలను పుతిన్ వెల్లడించే అవకాశాలు కూడా ఉన్నాయి. ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ పేరుతో ఫిబ్రవరి 24వ తేదీన రష్యా దాడికి దిగిన విషయం తెలిసిందే. కానీ ఇప్పటి వరకు ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నట్లు కానీ, ఆక్రమణకు వెళ్లినట్లు కానీ పుతిన్ అధికారికంగా చెప్పలేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ యూదుడు కావడం వల్ల.. ఆ దేశంపై డీనాజిఫికేషన్‌లో భాగంగా దాడి చేపట్టినట్లు కూడా పుతిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. మే 9వ తేదీన పుతిన్ చేసే ప్రకటనతో ఆ దేశం తన రిజర్వ్ దళాలను యుద్ధ రంగంలోకి దించే అవకాశాలు ఉ



న్నాయి. అయితే గత రెండు నెలలుగా సాగుతున్న వార్‌లో ఇప్పటి వరకు పది వేల మంది రష్యా సైనికులు చనిపోయి ఉంటారని పశ్చిమ, ఉక్రెయిన్ దేశ అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల, మే 3, ప్రజాపాలన : చీరాల మండలం, తోటవారిపాలెం గ్రామంలో, పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా, వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్, మాజీ ఎంఎల్ఏ ఆమంచి కృష్ణమోహన్, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మాజీ ఎమ్మెల్యే ఆమంచి కి, ఆలయ కమిటీ వారు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఆయన వెంట రావిపాటి రాంబాబు, రావిపాటి లక్ష్మీపతి, అప్పల వెంకటేశ్వర్లు, గడం వాసుబాబు, ఏజండ్ల శ్రీనివాసరావు, మల్లెల శివ, డేగల శ్రీను, సుబ్బారావు, రంగినేని నాగరాజు, మొహమాటం కోటి పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఫిషర్మెన్ సెల్ కన్వీనర్ గా పామంజి రాంబాబు

### అభినందించి, నియామకపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు



చీరాల, మే 3, ప్రజాపాలన : అన్ని రంగాల ప్రజల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి, ప్రత్యేకించి మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేయాలని, భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు సూచించారు. బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ఫిషర్ మెన్ సెల్ కన్వీనర్గా, పామంజి రాంబాబు నియమితులైన సంధర్బంగా, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి కుమార్, మేడికొండ భరణీరావు, పింజల భరణీరావు, శంకరశెట్టి నాగేశ్వర రావు, మల్లారపు వెంకటేశ్వర్లు, గడ్డం ఆనంద్, గౌరాబత్తుని జైశంకర్, లేళ్ళ భాస్కరరావు, నాశిన మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, మే 3, ప్రజాపాలన : చీరాల నవాబ్ పేట లోని ఈద్గా మైదానం లో, రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన, ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో, స్థానిక శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, రంజాన్ పండగని, ముస్లిమ్స్ చాలా సహనంతో, కఠిన నియమ నిబంధనలు పాటిస్తూ, ఉపవాసం ఉంటారని, ఎమ్మెల్యే బలరామ్ పేర్కొంటూ, అందరికీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత స్థానికనాయకులు, ముస్లింపెద్దలు ఎమ్మెల్యే బలరామ్కు సాదర స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తితో పాటు, 8వ వార్డ్ వైసిపి ఇంచార్జి షేక్ మహిమూద్, షేక్ మస్తాన్వలీ, షేక్ గని బాషా, సయ్యద్ అమీర్, కబీర్, షేక్ రియాజ్భాషా, షేక్ అల్లాబక్షు, షేక్ అబ్దుల్ సలామ్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమాలలో దాచూరి రామిరెడ్డి సేవలు చిరస్మరణీయం - యూటీఎఫ్ సీనియర్ నాయకులు కె వీరాంజనేయులు



చీరాల, మే 3, ప్రజాపాలన : ఉపాధ్యాయఉద్యమాలలో, ఉపాధ్యాయులసమస్యల పరిష్కారానికి, స్వర్గీయ మాజీఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, యు టి ఎఫ్ సీనియర్ నాయకులు కె. వీరాంజనేయులు అన్నారు. దాచూరి రామిరెడ్డి చిత్రపటానికి పూలమా లలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు వీరాంజనేయులు మాట్లాడుతూ, అహర్నిశలు ఉపాధ్యాయుల శ్రేయస్సుకై, అలుపెరుగని పోరాటం చేసి, స్ఫూర్తి ప్రదాతగా దాచూరి రామిరెడ్డి నిలిచారని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, రామిరెడ్డి చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమనులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు: శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండనేడు ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా వినుకొండ పట్టణంలోని తిమ్మాయిపాలెం రోడ్ లో గల ఈద్గా వద్ద నిర్వహించిన లిప్రత్యేక పార్ధనలి లో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొంన్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమనులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ ఆయు-ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర, సోదరీమనులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని శాసనసభ్యుల వారు అన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఫిత్రా మరియు జకాత్ రూపంలో ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకొంటారని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. 30-04-2022 శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో భాగంగా మర్కస్ మసీదు ను సందర్శించగా, లిమర్కస్ మసీద్ నిర్మాణం కొరకు తన సొంతంగా 15 లక్షల రూపాయలను విరాళాన్నిలి ఇస్తానని మాట ఇవ్వగా, నేడు రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా నందు మత, మసీదు కమిటీ పెద్దలకు ఇచ్చిన మాట ప్రకారం తమ వంతు లి15 లక్షల రూపాయల విరాళాన్నిఅందజేసిన శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. ఇంకా కూడా ప్రభుత్వం తరపున మసీదు అభివృద్ధి కి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కమిటీ వారికి హామీ ఇచ్చారు.

## హనుమాన్ జంక్షన్ లో బైక్ దొంగ అరెస్టు 18లక్షలు విలువ చేసే14 బైక్ లు స్వాధీనం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మే03:జిల్లా లో పలు చోట్ల బైక్ చోరీలకు పాల్పడుతున్న ఓ దొంగ ను మంగళవారం హనుమాన్ జంక్షన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమాన్ జంక్షన్ సీఐ సతీష్ తో కలిసి డి.ఎస్పీ విజయపాల్ వివరాలు వెల్లడించారు. ఏలూరు జిల్లా కొత్త పేట కు చెందిన పెరుమల్లా దాలయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా బైక్ చోరీలు చేస్తూ తప్పించుకుని తిరుగుతున్నాడు. మంగళవారం వేలేరు క్రాస్ రోడ్డు వద్ద దాలయ్యా అనుమానాస్పదంగా ఉన్నందున ఆదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా నేరాలు అంగీకరించాడు. హనుమాన్ జంక్షన్ లో ఏడూ బైక్ లు వీరవల్లిలో, అత్కురు, ఏలూరు తాడేపల్లి గూడెం తణుకు లో ఒకటి, రాజమండ్రి లో రెండు, బైక్ లు చోరీ చేసినట్లు మొత్తం పద్దెనిమిది లక్షల రూపాయలు విలువ చేసే 14 ద్విచక్రవాహనలు స్వాధీనం చేసుకుని ముద్దాయి ని రిమాండ్ కు తరలించారు. ముద్దాయి పై గతం లో ఏలూరు తాడేపల్లి గూడెం మరియు రాజమండ్రి పోలీస్ స్టేషన్లో పలు కేసుల్లో ముద్దాయి గా ఉన్నాడని తెలిపారు. ఈ సందర్బంగా ముద్దాయి ని పట్టుకోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన హనుమాన్ జంక్షన్ సీఐ సతీష్ ను మరియు వారి సిబ్బంది ను డి.ఎస్పీ విజయ పాల్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు అంతేగాక పలు రివార్డు లకు ఎంపిక చేస్తామని డి.ఎస్పీ తెలిపారు.

## తంటికొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

### జగ్గంపేట నియోజవర్గ ఇన్చార్జి మరోతి శివ గణేష్



గోకవరం ప్రజాపాలన విలేకరి మే 3: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న లిఇంటింటికి కాంగ్రెస్లి కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తంటికొండ గ్రామం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు జరిపించి, స్థానిక ఎస్సీ కాలనీ నందు చర్చిలో ప్రార్థనలు జరిపించి అనంతరం మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించి స్థానిక మీడియా ప్రతినిధులతో సమావేశం పూర్తి చేసిన తర్వాత ఇంటింటికి కరపత్రాలు పంచుతూ లిఇంటింటికి కాంగ్రెస్లి కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరియు మరోతి శివ గణేష్, కాకినాడ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలోని 67 పంచాయతీల పరిధిలోని 235000 ఓటర్లకు 65 వేల గృహాలను సందర్శించి కేంద్ర రాష్ట్ర వైఫల్యాలను వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి లిహస్తం గుర్తుపైలి ఓటు వేసి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా ప్రతి పౌరుడు కృషిచేయాలని అర్థిస్తూ ప్రసారం చేయనున్నామని అన్నారు. తంటికొండ గ్రామంలో ఎస్సీ కాలనీలో పంచాయతీ వారు వీధి కుళాయిలు నిలిపివేసి జి ఎల్ ఆర్ ట్యాంకు కు మాత్రమే త్రాగు నీరు విడుదల చేయడాన్ని మహిళలందరూ శివ గణేష్ దృష్టికి తీసుకు వచ్చారు. శివ గణేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ శ్రీను తో కలిసి పంచాయతీ సెక్రెటరీ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని, కాని పక్షంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాట్ల గాంధీ రాజు, చెక్కా ఫణి, జగ్గంపేట గండేపల్లి గోకవరం మండల అధ్యక్షులు శ్రీ వత్సవాయి బాబు, డాక్టర్ నక్కా సత్యనారాయణ, గుర్రాల రత్నాజీ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ శ్రీను, గొంప కొండబాబు, బొల్లం బాపిరాజు, కోలపర్తి వీర వెంకట రావు, బదిరెడ్డి ప్రసాద్, మాసారపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాద్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలి : ఎపిటిఎఫ్ (1938)



గుంటూరు(ప్రజాపాలన ప్రతినిధి ) : ఉపాధ్యాయులకు ప్రమోషన్ లు, బదిలీల షెడ్యూల్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎపిటియఫ్(1938) గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి.రాజు, మేకల సుబ్బారావు ఒక ప్రకటనలలో కోరారు. అదే విధంగా ఎండలు విపరీతంగా ముదిరిపోతున్నందున తక్షణం వేసవి సెలవులను ప్రకటించి ఉపాధ్యాయులు, విద్యార్థులను సేవ్ చెయ్యాలని కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి చొరవ చూపాలని కోరారు. బేస్ లైన్ టెస్టులు పాఠశాలలు మూసే సమయంలో కాకుండా, తెరిచే సమయం లో నిర్వహించాలని సూచించారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించాలని, దీనికై తక్షణం షెడ్యూల్ విడుదల చెయ్యాలని కోరారు. ఇతర శాఖల్లో కల్పించిన విధంగా మ్యూచువల్ ట్రాన్స్ఫర్స్ కు ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రతి కేటగిరి లో బదిలీలు జరిపి పదోన్నతులు కల్పించి పాఠశాలల్లో సిబ్బంది కొరతను తీర్చాలని కోరారు. మండల విద్యా కార్యాలయాలల్లో పనిచేస్తూ ఐదు సంవత్సరాలు పూర్తయిన సర్వశిక్ష సిబ్బంది ని బదిలి చెయ్యాలని కోరారు. మండల విద్యాశాఖాదికారులను కూడ బదలీ ల పరిదిలోకి తేవాలనీ. ఇటీవల ఉన్నత పాఠశాల లో విలీనమైన ప్రాథమిక పాఠశాల యల్.ఎఫ్ హెచ్ ఎంలను, వారి అర్హతకు తగ్గినట్లు స్కూల్ అసిస్టెంట్ గా వారి ప్రమోషన్ తేదినుండి సర్వీసు ఇవ్వాలనీ, ఉపాధ్యాయులను కు కూడా బదిలీలు నిర్వహించాలని విన్నవించారు. ముఖ్య మంత్రి ఎంతో అట్టహాసంగా మొదలు పెట్టిన " నాడు...నేడు" వలన పాఠశాల లో నమోదులు పెరిగాయని, కాని అవసరమైన చోట తగినంత ఉపాధ్యాయులు లేక విద్య కుంటుబడే అవకాశం ఉందన్నారు.. కావున ప్రతి ఉన్నత పాఠశాల కు సరిపడి ఉపాధ్యాయులు ను కేటాయించి, ప్రమోషన్ ల షెడ్యూల్ ను ప్రకటించాలనీ ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు కోరారు.

## పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి




వినుకొండ మే 02 (ప్రజాపాలన ప్రతినిధి):పిడుగురాళ్ళ లో పల్నాడు జిల్లా ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చిన జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల్ రావు. వినుకొండ పట్టణంలో ని పుతుంబాక వెంకటపతి భవనం లో 21/5/22 న పిడుగు రాళ్ళ పట్టణంలో జరిగే సభలకు మద్దతు గా జరిగే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అధ్యక్షుడు గా రాజవరపు ముని వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి చేకూరి సురేష్ రాజా, నూజెండ్ల మండలం కార్యదర్శి కంభంపాటి సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు పెనుమాల వెంకటేశ్వర్లు, బొల్లాపల్లి మండలం కార్యదర్శి శ్యామల కోటిరెడ్డి , సి ఐ టి యూ నాయకులు హనుమంతు రెడ్డి గారు వినుకొండ పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు.

## మంత్రి బొత్సా... ముందు తెలంగాణ కరెంటు బిల్లులు కట్టి తరువాత ఏ.పి గురించి మాట్లాడండి..

### మండల తెలుగుయువత అధ్యక్షులు గుండా శివప్రసాద్




గోకవరం, ప్రజాపాలన విలేకరి మే 3: రాష్ట్రం హైదరాబాద్ లో కరెంటు సరిగా ఉండదు, జనరేటర్ వేసుకు వచ్చానని ఏపి మంత్రి బొచ్చా సత్యన్నారాయణ చెప్పడం సిగ్గు చేటని, ఏపి లో అంతకంటే దారుణమైన కరెంటు కోతలు ఉన్నాయని, దానికి తోడు అంతకంటే దారుణంగా బిల్లులు ఉన్నాయని, ఇక్కడదో తమరి ప్రభుత్వం ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడటం చూస్తే .దెయ్యాలు వేదాలు. వల్లిస్తున్నట్లు ఉందని శివప్రసాద్ ఒక ప్రకటనలో అన్నారు. తమరు ఒక బాధ్యత కలిగిన మంత్రిగా ఉండి, 15 నెలలుగా ప్రక్క రాష్ట్రం లో కరెంటు బిల్లులు ఎగ వేయడం సిగ్గు చేటని అన్నారు. చివరకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బోర్డ్ తో బిల్లులు కట్టమని అడిగించుకునే స్థాయికి బొత్సా దిగ జారిపోతే, ఇక సామాన్యులు పరిస్థితి ఏ మిటని శివప్రసాద్ ప్రశ్నించారు. మీకంటే సామాన్యులే నయమని, తిన్నా, తినక పోయినా మీరు ఎంత దారుణంగా బిల్లులు పెంచినా నెల, నెలా బిల్లులు సక్రమంగా కడుతున్నారని, వారికున్న నిజాయతీ కూడా మంత్రి బొత్సా సత్యనారాయణ లేదని ఎద్దేవా చేశారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్



చిలకలూరిపేట: అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని చిలకలూరిపేట వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు మంగళవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని దీక్షలను విరమించారు. చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్లో ఉన్న ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దాన ధర్మాలు చేశారు. అదేవిధంగా చిలకలూరిపేట పట్టణంతోపాటు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఉన్న అన్ని ఈద్గాలు, మసీదుల్లో పండుగ వాతావరణం కనిపించింది. మత పెద్దలు మహ్మద్ ప్రవక్త సూక్తులను చదివి వినిపించారు.

## జె.కొత్తూరులో జోరుగా సభ్యత్వాలు నమోదు చేస్తున్న ఐ టి డి పి నియోజవర్గ కోఆర్డినేటర్ ఉంగరాల గణేష్



గోకవరం ప్రజా పాలన విలేకరి మే 3:కాకినాడ జిల్లా జగ్గంపేట మే 3: జగ్గంపేట మండలంజె. కొత్తూరు గ్రామం లో జోరుగా సభ్యత్వ నమోదు చేస్తున్న జగ్గంపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఐ టి డి పి ఛాంపియన్ ఉంగరాల గణేష్. గ్రామంలో తెలుగుదేశం పార్టీ లో పని చేయడానికి సిద్ధంగా ఉన్న కార్యకర్తలను టిడిపి సభ్యులుగా నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ 2022 నుండి 2024 వరకు పనిచేసే సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జోరుగా సాగుతుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ఈ సభ్యత్వ నమోదు 70000 సభ్యత్వాలు టార్గెట్ పెట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతల కన్నారావు గ్రామ ఉప సర్పంచ్ సైనం శ్రీను, దంట లోవ ప్రసాద్, కేసి రెడ్డి శ్రీను, చల్లా లక్ష్మణ్ రావు, అడపా అబ్బాయి పోతనపల్లి శ్రీను, నకిరెడ్డి అచ్చిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలు నివసిస్తున్న ఇళ్లను ఖాళీ చేయాలని హుకుం జారీ చేసిన బొల్లాపల్లి తహశీల్దార్

పల్నాడు జిల్లా.బ్యూరో . మే 3 (ప్రజాపాలన ప్రతినిధి) :బొల్లాపల్లి మండలంలోని రేమిడిచర్ల మరియు పరిసర ప్రాంతాలు ఒకప్పుడు మావోయిస్టు పార్టీ కంచుకోటలు, ఈ ప్రాంతంలో ఇప్పటికీ అంటరానితనం, సామాజిక, రాజకీయ ఆర్థిక అసమానతలు, కులవివక్షత రాజ్యమేలుతున్నాయి. 95 శాతం బహుజన వర్గాలు నివసించే ఈ మండలం, నేటికి అభివృద్ధి కి నోచుకోక, సాగు నీరు, త్రాగునీరు, విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు లేక వేలాది మంది ప్రతి సంవత్సరం ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు. రేమిడిచర్ల గ్రామంలో నివేశనాస్థలాలు లేని మాదిగ, మాల, చెంచు, దూదేకుల, ముతరాసిలాంటి కులాలు1978వ సంవత్సరంలో ఆ గ్రామ సర్వే నెంబర్ 192/7-2,199/%,200/3 తదితర నెంబర్ లలోని కుంట పోరంబోకు స్థలంలో తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకొనగా,



అప్పటి తహసీల్దార్ ఈపూరు మండలం వారు సదరు పేదప్రజల ఆక్రమిత స్థలాన్ని సర్వేచేసి, లేవుట్ ఏర్పాటు చేసి, 324/1983 తదితర నెంబర్లతో తేదీ 31-10-1983న వివిధ పేద వర్గాలకు చెందిన 80 కుటుంబాల ప్రజలకు డీకే.,పట్టాలు మంజూరు చేసి అందజేశారు. కాలక్రమంలో బొల్లాపల్లి మండల కేంద్రం ఏర్పడి 1988వ సంవత్సరం అప్పటి వినుకొండ శాసన సభ్యులు గంగినేని వెంకటేశ్వరరావు మరియు సత్యసాయిబాబా ట్రస్ట్ పుట్టపర్తి వారి సహకారం తో శాశ్విత గ్రహనిర్మాణాలు, విద్యుత్, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసి శాసన సభ్యులవారు తానే స్వయంగా ఈ ఉరచేరువు కాలనీనిలి ప్రారంభించారు. ఆ తరువాత ఇక్కడ చర్మకార వృత్తిచేసే మాదిగలు ఎక్కువగా నివసిస్తున్నందున 1989వ సంవత్సరం లో అప్పటి జిల్లా కలెక్టర్ డిస్టిక్ మేజిస్ట్రేట్ గుంటూరు వారు చర్మకారులను ఒక సొసైటీ గా ఏర్పాటు చేసి వారికి యస్.సి కార్పొరేషన్ ద్వారా షేడ్స్ మరియు లెదర్ ట్యానింగ్ టబ్స్ ని ఏర్పాటు చేసి లోన్లు మంజూరు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన అనేక ప్రభుత్వాలు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి అన్ని రకాల ప్రభుత్వ సౌకర్యాలు సేవలు అందించారు. ఈ ఉరచేరువు కాలనీ ప్రక్కనే అదే సర్వే నెంబర్లలో ఉన్న 42 ఎకరాల మిగులు భూమిని గ్రామానికి చెందిన వివిధ పేద వర్గాల ప్రజలు ఆక్రమించుకుని కరెంటు బోర్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఈ పరిస్థితులలో గత 5 రోజుల క్రితం బొల్లాపల్లి తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ వారి ఆఫీస్ సిబ్బందిని మరియు పోలీసులను తీసుకుపోయి హఠాత్తుగా కాలనీ ఖాళీ చేయాలని లేదంటే బుల్ డోజర్లతో కాలనీ కూల్చి వేస్తామని పేద ప్రజలను మహిళలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ హఠాత్తు పరిణామంతో కాలనీలోని పేద ప్రజలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ ఉరచెరువు నివాసిత ప్రజలు ఓకేమాటపై గత శాసనసభ ఎన్నికలలోనూ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఓట్లు వేసి ఆ పార్టీ నాయకులకు అండగా ఉండి వారినే స్థానిక ప్రజాప్రతినిధులుగా గెలిపించుకున్నారు. బొల్లాపల్లి తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ అనాలోచిత వైఖరితో ప్రస్తుత వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడికి కానీ, స్థానిక ప్రజాప్రతినిధులకు గాని, పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు రెవిన్యూ అధికారులకు తెలియజేయకుండా తానే నియంతలా వ్యవహరిస్తూ పేద ప్రజల వద్ద నుండి యే ప్రయోజనం ఆశించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడో ఆలోచించాల్సిన విషయం ఇతనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బొల్లాపల్లి తహశీల్దార్ తన అనైతిక, చట్టవ్యతిరేకమైన బెదిరింపు చర్యలను మానుకోకపోతే నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలు దళిత ప్రజా సంఘాలను కలుపుకుని ఒక ఐక్యకార్యాచరణ తో రేమిడిచర్ల గ్రామంలోని పేద ప్రజలకు అండగా నిలబడి ప్రత్యక్ష ఉద్యమం, మరియు న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు నేరెళ్ళ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



సత్తెనపల్లి:ప్రజాపాలన: గత నెల రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో, నియామ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి.. (ఈద్-ఉల్-ఫితర్ )రంజాన్ పర్వ దినోత్సవాన ప్రార్థనా స్థలాల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేసారు. పిడుగురాళ్ల మార్గంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈద్గా వద్ద జరిగిన ప్రార్థన వేడుకల్లో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు లిఅంబటి రాంబాబులి పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముస్లిం మైనార్టీ వర్గాలకు చేస్తున్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముస్లిం సోదరులకు ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత రెండేళ్లుగా కరోనాతో ఇంటికే పరిమితమైన ముస్లిం సోదరులు ఈ ఏడాది వాతావరణం, పరిస్థితులు.. అనుకూలంగా ఉండడంతో భారీ సంఖ్యలో ఈద్గాల వద్ద ప్రార్థనలకు హాజరయ్యారు. నివాసాలు, ప్రార్థనా మందిరాలు రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటా పిండివంటల ఘుమఘుమల తో ,బంధుమిత్రులతో కళకళలాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగుర్ మీరా న్ , ముస్లిం మత పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో ఘంటసాల కళా నిలయం ఆధ్వర్యంలో నాటకోత్సవాలు



సత్తెనపల్లి ప్రజాపాలన : సత్తెనపల్లి పట్టణంలోని పోలేరమ్మ గుడి దేవస్థానం నందు ఘంటసాల కళాపరిషత్ 17వ వార్షిక నాటకోత్సవముల కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రిక బ్రోచర్ ను కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్. జి .శ్రీ ధర్, వ్యవస్థాపక అధ్యక్షులు బుడుగాల సుబ్బారావు,ఉపాధ్యక్షుడు పణిదరపు సూర్య ప్రకాశరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కంబాల శ్రీనివాస్,బెజగం రవికుమార్,గుండవరపు అమరనాథ్,కూకుట్ల శ్రీనివాసరావు,శిరిగిరి వెంకట్రావు,శిఖా ఆదామ్, గూడవల్లి అనిల్ కుమార్, కే నాగ బ్రహ్మచారి, దాసరి తిరుపతి రావు, ఆర్.కె మూర్తి, తదితరులు ఆవిష్కరించారు. సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రము నందు 08-05-2022 తేదీన ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఘంటసాల కళానిలయం ఆధ్వర్యంలో నాటకోత్సవాలు మొదలవుతాయి, కావున కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు,పుర ప్రముఖులు,పుర ప్రజలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.మే 3.(ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట: లిరంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ లోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. భారీగా తరలి వచ్చిన ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.లి

## ఘనంగా లాబాబీన్ లైన్ మసీదులో రంజాన్ వేడుకలు



రాజమహేంద్రవరం సిటీ: ప్రజాపాలన ప్రతినిధి:పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక జాంపేట లాబాబీన్ లైన్ మసీదు లో మంగళవారం రంజాన్ ప్రార్థనలు ఘనంగా జరిగాయి. ముస్లిం సహోదరులు ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు రంజాన్ ఈద్ ముబారక్ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మసీద్ అధ్యక్షులు జేఏసీ నాయకులు హబీబుల్లాఖాన్ మీడియాతో మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన నెల అన్నారు. ఈ నెలలో సంపాదనా పరులైనవారు పేదలకు దాన ధర్మాలు చెయ్యాలని ఖురాన్ బోధిస్తుందన్నారు. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జఖత్ కార్యక్రమాన్ని పటేల్ ప్రతి ముస్లిం ఆచరించాలని,దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పవిత్రత అన్నారు. కుల మతాలకు అతీతంగా రాజమహేంద్రవరం నగరం మత సామరస్యానికి ప్రతీక అన్నారు. రంజాన్ నెల సందర్భంగా జాంపేట లో నమాజ్ కార్యక్రమాలకు సహకరించిన ప్రజాప్రతినిధులు మున్సిపల్ రెవిన్యూ పోలీస్ అధికారులకు అధికారులకు ప్రజలకు హబీబుల్లఖాన్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో ముస్లిం నాయకులు మాజీ కో ఆప్షన్ నాయకులు రఫిక్ రాజా, మసీద్ డైరెక్టర్ సయ్యద్ రబ్బానీ, కమల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు



కారంపూడి... మే03... ప్రజా పాలన... ప్రతినిధి :మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మా రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో దేశం పార్టీ సభ్యత్వ నమోదు గురించి అన్ని గ్రామాలలో అవగహన కల్పిస్తున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రమాద భీమా ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలోని సభ్యత్వ నమోదు లో ప్రథమ స్థానంలో కారంపూడి మండలం నిలిపే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ అక్కినేని ప్రసాద్,మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్,పంగులూరు అంజయ్య,పంగులూరు పుల్లయ్య,చప్పిడి రాము,దోర్నాల బ్రహ్మ రెడ్డి, కటికల బాలకృష్ణ,మస్తాన్ జాని, గమిడి పూర్ణయ్య, హరి,ఐటీడీపీ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు వై.శ్రీనివాస్ రంజాన్ శుభాకాంక్షలు



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి :ఈదూల్ ఫితర్(రంజాన్) సందర్భంగా స్థానిక నెహ్రూనగర్ ఈద్గాలో రాయల్ మాన్క్ పేష్ ఇమామ్ అల్ హాజ్ మౌలానా అబ్దుల్ హాఫీజ్ ఖాన్ రజ్వీ సాహెబ్ నమాజ్ చదివి వినిపించారు. నగరంలో వివిధ పార్టీల నేతలతో పాటు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం సమాజం పట్ల అపార గౌరవం కలిగిన వ్యక్తి జనసేన అధినేత పవన్ కల్యాణ్ అని, వారి భద్రత అంతా చూసేది ముస్లింలేనని ముస్లింలు అంటే అంత నమ్మకమని వై.శ్రీనివాస్ కొనియాడారు. ఈ సందర్భంగా ముస్లిం సమాజానికి, ఈద్గా కమిటీ గౌరవ అధ్యక్షులు ఎండి కరీంఖాన్, అద్యక్షులు ఎండి అమానుల్లాబేగ్, షేక్ సుభాన్ తదితరులకు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ భాషా లిమ్రా, నగర కార్యాదర్శి షేక్ బషీర్, షేక్ గౌస్ ఖాశిమ్‌లకు ఈ సందర్భంగా వై.శ్రీనివాస్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## దానగుణం, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్



కారంపూడి... మే03...ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలోని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఘనంగా నిర్వహించారు వినుకొండ రోడ్ లో గల ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు పిల్లలు దువ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసంలో 'సత్ప్రవర్తన, నియమనిష్టలతో కూడిన జీవనవిధానానికి మార్గం చూపిన ఖురాన్ ఆవిష్కృతమైన పండుగ రంజాన్ అని, ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం క్షమాగుణం, త్యాగం, దానం చేయడం లాంటి సుగుణాలను బోధిస్తుందని, శాంతి, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. నెలరోజుల ఉపవాస దీక్షలు ఆనంతరం రంజాన్ పండుగ చేసుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు ముందుగా ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## మంచి తనానికి ప్రతీక రంజాన్



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: మంచితనం, సేవా తత్వానికి రంజాన్ ప్రతీక అని రుడా ఛైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నెహ్రూ నగర్ ఈద్గాలో జరిగిన ఈదుల్ ఫితర్ నమాజ్, తదితర కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ ఈ నెల రోజుల పాటు కఠిన ఉపవాసాలు చేసి నిన్నటితో 30 రోజులు పూర్తి చేసుకొని ఉపవాసాల యొక్క ప్రతి ఫలాన్ని అల్లా స్వయంగా ఇవ్వాలని ఆకాంక్షించారు. అలాగే దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చి మైనారిటీలును ప్రోత్సహించారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తండ్రికి తగ్గ తనయుడిగా మైనారిటీ సబ్ ప్లాన్ చేసి మైనార్టీలకు అండగా నిలిచారన్నారు. అలాగే అందరికీ అల్లా దీవేనలతో ఈ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా చేసుకోవాలని, ఆ అల్లా ఆశీస్సులు అన్ని వేళలా మీకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఏ అవసరం వచ్చినా ఆ అల్లా దీవెనలతో అన్ని వేళలా మీకు తోడుగా ఉంటానన్నారు. అందరికీ మరొక సారి ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీం ఖాన్, బేగ్, అన్వర్, ఖలీల్, బళ్లా శ్రీను, ఆలీ, మరియు తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 04, మే 2022

## 'ఆటో మ్యుటేషన్'తో అంతా అయిపోదు!

భూములకు సంబంధించిన ఏ చిన్న సంగతైనా లక్షలాది రైతు కుటుంబాల జీవితాలతో ముడిపడి ఉంటుంది. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి కాని భూమి, రైతు ఎప్పటికీ నిలిచే ఉంటారు. లోతైన పరిశీలన, చర్చ, భాగస్వామ్యంతో మాత్రమే భూ సంబంధాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవాలి. పరిస్థితి అలా లేదు. ఆదరాబాదరాగా తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికే రెవిన్యు భూ పాలన వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసాయి. ఇటీవల వ్యవసాయ భూముల విషయమై వచ్చిన రెండు వార్తలను పురస్కరించుకునే ఈ ప్రస్తావన అంతా. ఈ రెండు వార్తలలో ఒకటి రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియాతో మాట్లాడిన సంగతులు కాగా రెండవది అమరావతి నుంచి రిపోర్టయిన రాష్ట్రస్థాయి రెవిన్యూ అధికారులు సమీక్ష. ఈ సమీక్షకు తక్షణ నేపథ్యం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తన భూమి రికార్డు మార్చడం లేదని మనస్తాపం చెంది, గుంటూరు (రూరల్) జిల్లాలో జరిగిన ఒక రైతు ఆత్మహత్య. దీనికి ప్రతిస్పందనగా రెవిన్యూ అధికారులు కొన్ని ప్రకటనలు చేసారు, అందులో కీలకమైనది భూముల యజమానుల పేర్ల మార్పుకు 'ఆటో మ్యుటేషన్' అనే ఒక కొత్త ప్రక్రియకు ఏర్పాట్లు. తొలుత 'మ్యుటేషన్', ఆనక 'ఆటో మ్యుటేషన్' అంటే ఏమిటో చూద్దాం.'మ్యుటేషన్' అంటే మార్పు. భూమి హక్కుల రికార్డులో చేసే మార్పులను ఇప్పుడు 'మ్యుటేషన్' అనే మాటతో పిలుస్తున్నారు. వెంకటరావు అనే ఆసామి సుబ్బారావు అనే మరో ఆసామి నుంచి రెండు ఎకరాల భూమి కొన్నాడు. నగదు చెల్లించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నాడు. ఇప్పుడు ఆ గ్రామ రికార్డులో ఉన్న సుబ్బారావు పేరు తీసేసి వెంకటరావు పేరు పెట్టాలి. ఇది జరగాలంటే వెంకటరావు తన క్రియ దస్తావేజు పట్టుకొని స్థానిక తాశీల్దారుకు మార్పు / మ్యుటేషన్ కోరుతూ ధరఖాస్తు చేయాలి. ఈ మార్పులు చేయడానికి భూమి హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, దాని నియమాలలో నిర్దేశించిన పద్ధతిలో, ఆ పరిమితులకు లోబడి తాశీల్దార్ వ్యవహరించవలసి ఉంటుంది. దీనినే 'మార్పు' లేక 'మ్యుటేషన్' అంటున్నారు. ఇప్పుడు 'ఆటో మ్యుటేషన్' అంటే ఏమిటో చూద్దాం. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అవ్వగానే, ఆన్‌లైన్ ఫోన్ పేమెంట్‌లో అవతలి వాడి ఖాతాలోకి నగదు బదిలీ అయినట్లుగా సుబ్బారావు పేరున ఉన్న భూమి వెంకటరావు పేరున తనంతతానే మారిపోతుందన్నమాట. ఇదంతా ఎందుకంటే భూమి కొనుగోలు చేసిన వ్యక్తి తన పత్రాలతో తాశీల్దార్ వద్దకు వెళ్తే అక్కడ లంచం ఇవ్వనిదే మార్పు చేయడం లేదని, కాలయాపన జరుగుతుందని దానిని నివారించడానికన్నది జవాబు. ఆటో మ్యుటేషన్ అనే సాంకేతిక ఉపకరణం ద్వారా రెవిన్యూ అధికారుల పరిధిని, జోక్యాన్ని తగ్గించేస్తే అవినీతి ఆగిపోయి లేదా తగ్గిపోయి పట్టా మార్పులు, బదిలీలు నిరాటంకంగా జరిగిపోతాయా? భూములకు సంబధించిన హక్కుల బదిలీ, మార్పులు, చేర్పుల వ్యవహారాలూ ప్రస్తావిత వెంకట్రావు సుబ్బారావుల చిత్రం అంత సరళంగా వుండవు. చాల హక్కులు, వ్యక్తులకే కాదు ప్రభుత్వానికి భాగస్వామ్యం ఉండే అవకాశం వుంది. అందుచేతా ముందు వెనుక చూసుకొని, సాధ్యమైనంత వరకు అందరికీ సమాచారం, అవకాశం ఇచ్చి మార్పుల ప్రక్రియను చేపట్టవలసి ఉంటుంది. అలాగాకపోతే హక్కుల వివాదాలు తగ్గకపోగా పెరిగిపోయే అవకాశాలే ఎక్కువ. భూ పరిపాలనలో భూములకు సంబంధించి వివిధ రకాల సమాచారాలను ఇచ్చే రికార్డులు వున్నాయి. గతంలో ఒక రెవిన్యూ గ్రామానికి 34వరకు భూమి రికార్డులు ఉండేవి. వాటికి 'జమాబంది' పేరున ప్రతి ఏడాది ఆడిట్ ఉండేది. జమాబంది పూర్తయితేనే ఆ ఫసలి (వ్యవసాయక సంవత్సరం) భూమి రికార్డుల మార్పులు చేర్పులు ముగిసినట్లుగా భావించేవారు. ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఒక గ్రామానికి భూమి రికార్డులు 34 నుంచి 11కు చేరాయి. భూమి రికార్డులను రెండు రకాలుగా చూడాలి 1. సెటిల్మెంట్ భూమి రికార్డులు 2. రెవిన్యూ భూమి రికార్డులు. రెవిన్యూ భూమి రికార్డులు ప్రతి ఫసలికి తాజా పర్చబడితే, భూ పాలనకు పునాదైన సెటిల్మెంట్ భూమి రికార్డులను ప్రతి 30 ఏళ్లకు ఒకసారి కొత్తగా తయారుచేసుకోవాలి. స్థూలంగా చెప్పాలంటే రాయలసీమ, ఉత్తర, దక్షిణ కోస్తాలకు చెందిన మన సెటిల్మెంట్ భూమి రికార్డులు 60 నుండి 100 ఏళ్ల పాతవి. సెటిల్మెంట్ భూమి రికార్డులకు రెవిన్యూ భూమి రికార్డుల సమాచారానికి అంతరం ఎంతగా పెరిగిపోయిందంటే, సెటిల్మెంట్ భూమి రికార్డులో ఉన్న మొదటి యజమాని నుంచి ఇప్పటి యజమానికి భూమి ఎలా సంక్రమించిందని అడిగితే చెప్పలేని స్థితి వచ్చేసింది. భూ యజమానుల హక్కుల నమోదు, మార్పులకొరకు 1971లోనే భూమి హక్కులు పట్టాదారు పాసు పుస్తకాల చట్టం చేసారు. 1980, 1989లలో చట్టానికి సవరణలు వచ్చాయి. అయితే ఈ చట్టానికి మూడవ సవరణ 2016లో జరిగింది.హక్కుల రికార్డు మార్పిడికి పట్టాదారు పాసు పుస్తకాల చట్టంలో ఉన్న ఏర్పాటు ఏమిటి? వెంకటరావు ధరఖాస్తుపై గ్రామ రెవిన్యూ అధికారి, రెవిన్యు ఇన్‌స్పెక్టర్ ప్రాథమిక విచారణ చేయాలి. ఆ భూమికి సంబంధం ఉన్నవారికి, అప్పటికే రికార్డులో నమోదై ఉన్నవారికి లిఖిత నోటీసు (సమాచారం) ఇవ్వాలి. ఇదిగాక ఆ గ్రామ ప్రజలకు తెలిసే విధంగా తాము ప్రతిపాదిస్తున్న మార్పులకు ముందు రికార్డు ఎలా ఉంది, ఇప్పుడు మారిస్తే ఎలా ఉండబోతున్నది చూపిస్తూ ఒక ముసాయిదా హక్కుల రికార్డును ప్రజలముందు ఉంచాలి. సమస్య ఏమిటంటే, ఈ పారదర్శకమైన ప్రక్రియను పాటించడం వలన సమస్యలు రావు, వాటిని పాటించకపోవడం వలనే వివాదాలు వస్తున్నాయి. భూమి రికార్డు మార్పులో పైన చెప్పిన ప్రక్రియ (ప్రాసెస్)ను చేపట్టకుండ ఉండేందుకు లేదా దానిని 'బైపాస్' చేసి మండల రెవిన్యూ కార్యాలయంలోనే రికార్డును నేరుగా మార్చేయడానికి అధికారులు భారీగా లంచాలు గుంజుతున్నారని, 'లంచం' రేటు తేలేవరకూ 'ప్రక్రియ' పేరుతో సాగదీస్తున్నారని ఆరోపణ. ఇది అక్షరాల నిజం. అయితే తానుగా పీకలలోతు అవినీతిలో కూరుకుపోయిన రాజకీయ నాయకత్వానికి అధికారుల అవినీతిని అరికట్టగలిగే రాజకీయ సంకల్పం, నైతిక శక్తి ఎలా వుంటుంది? అధికారులు వ్యక్తులుగా పాల్పడే అవినీతి మీద వచ్చిన ఫోకస్ వేరే రూపాలలో జరిగే అవినీతిపై ఉండదు. సచివాలయంలోని ఐఏఎస్ అధికారులకు ఈ వాస్తవం తెలీదా?! మహాబాగా తెలుసు. రాజకీయ నాయకులకూ తెలుసు. ఇది ఒక విషవలయం. అంతే. అధికారంలో ఉన్న రాజకీయ నాయకత్వానికి చిరాకు తెచ్చే సమస్యలకు సీనియర్ అధికారులు పరిష్కారం చూపాలి. అదే సమయంలో మౌలిక అంశాలలోకి వెళ్లకూడదు. ఒక గ్రామం టీస్టాల్‌లో దళితులకు వేరే గ్లాసులతో టీ ఇస్తున్నారని ఫిర్యాదు వస్తే దాని విచారణకు వెళ్ళిన ఐఏఎస్ వారు ఆ గ్రామ టీ దుకాణాలలో ఇక నుంచి డిస్పోజబుల్ గ్లాసులు వాడాలని ఆర్డరు వేసారు. అది చమత్కారంతో కూడిన పరిష్కారం. భూ రికార్డుల మార్పిడికి వీఆర్వో నుంచి తాశీల్దార్ వరకు తినేస్తున్నారు గనుక వారిని బైపాస్ చేసే సాఫ్ట్‌వేర్ పరిష్కారమే ఈ 'ఆటో మ్యుటేషన్' సుమా!

# సామాజిక ప్రజాస్వామ్య ప్రవక్త



వీరశైవ సంప్రదాయాన్ని మహోజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు. లింగాయత ధర్మ సృష్టికర్త మహాత్మా బసవేశ్వరుడు విశ్వ గురువు, మహా మానవతావాది, సంఘ సంస్కర్త. కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీ.శ. 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడు. స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది. క్రీ.శ. 1134లో ఆనందానామ సంవత్సరంలో నేటి కర్ణాటక బీజాపూర్ జిల్లా బాగేవాడిలో బసవేశ్వరుడు జన్మించారు. స్త్రీ పురుష అసమానతలు బాల్య వివాహాలు సతి సహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆ మహాత్ముడు ఆనాడే కృషి చేశాడు. దురాచారాలు స్వార్థపరుల సృష్టి అంటూ వాటిపై సమరభేరి మోగించిన సాంఘిక విప్లవకారుడు బసవణ్ణ. సర్వసమానత్వమే శాంతికి మూలమని ఆయన ఉపదేశించారు.జాతి, వర్గ భేదం లేకుండా అందరూ దీక్షా సంస్కారం పొందవచ్చునని చెప్పిందే లింగాయత ధర్మం. బూజుపట్టిన మూఢాచారాలకు సంప్రదాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన మొదటి సంఘ సేవకుడు బసవేశ్వరుడు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను అరికట్టుటకు ఆ మహాత్ముడు ఆనాడే కృషి చేసాడు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని ఘోషించిన అపూర్వ ప్రగతిశీలి, మొట్టమొదటి కులాంతర వివాహం చేసిన గొప్ప సంఘసంస్కర్త. తన కాలపు సమాజ జీవితంలో వెలుగులు నింపిన చింతకుడు బసవణ్ణ జగమెరిగిన శ్రేష్ఠ దార్శనికుడు, ముక్త సమాజపు వైతాళికుడు. సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మనుషులు శాంతి సామరస్యాలతో సహజీవనం జరపాలని బోధించారు. సుఖసంతోషాలకు కష్టపడి పని చేయాలని నిరాడంబర జీవితం గడపాలని ఉపదేశించారు. వ్యక్తుల జీవితాలను సమాజ గమనాన్ని ప్రభావితం చేసే విధంగా బసవణ్ణ తన స్వంత ఒరవడిలో కొత్త ధర్మాన్ని సృష్టించారు. అదే లింగాయత ధర్మం. అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను బసవణ్ణ తీవ్రంగా ఖండించారు. ఆయనకు పూర్వం స్త్రీలకు, పంచములకు ధార్మిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు ఉండేవి కావు. బసవణ్ణ ఆగమనంతో అందరు అన్ని బంధాల నుంచి విముక్తి పొందారు. వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచి ఒక నూతన సమ సమాజాన్ని స్థాపించారు. సమాజ నిర్మాణంలో ఆయన దార్శనికత నాయకత్వం ఇన్ని శతాబ్దాల తర్వాత కూడ స్ఫూర్తి నిస్తూనే ఉన్నాయి. బసవణ్ణకు పూర్వం పంచములకు, వెనుకబడిన కులాల వారికి దేవాలయంలోకి ప్రవేశం లేకుండేది. వారిని పశువులతో సమానంగా చూసే కాలంలో మహాత్మ బసవేశ్వరుడు సమ సమాజ స్థాపనకై దేవుడినే భక్తుడి వద్దకు తీసుకు రావడానికి ఇష్టలింగమును కనిపెట్టారు. పరమ శివునికి ప్రతిరూపమైన ఇష్ట లింగాన్ని చేతికిచ్చి గుడి సంస్కృతిని కుల వ్యవస్థను అంత మొందించారు. ఆచార పరాయణులు పంచములను గుడిలోనికి రానివ్వనపుడు ఆ గుడిలోని లింగాన్ని తెచ్చి వారి ఒడిలోన ఉంచిన మహనీయుడు బసవణ్ణ. నేడు మనం ఆచరించే యోగాని ఆనాడే ఆయన తన ఇష్టలింగ పూజలో జత చేశారు. మాంసాహారాన్ని త్యజించి శాకాహారాన్ని స్వీకరించడం ఇష్టలింగాదరణ, ఇష్టలింగ పూజ. ఇదే బసవణ్ణ సూచించిన భక్తి మార్గం. నరబలి, పశుబలి, యజ్ఞయాగాలు అర్థంలేని పూజలను నిరోధించి అనంతమైన, అతీతమైన సహజ శివ యోగమును బసవణ్ణ ప్రసరింపచేసినారు. సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండాలని మనుషుల మధ్య మతాల మధ్య సామరస్యం ఉండాలని ఆకాంక్షించిన ఆయన మొట్ట మొదటి కులాంతర వివాహం చేసి సమాజ గమనాన్ని ప్రభావితం చేసిన మొదటి సంఘ సేవకుడు. కుల మతాల మధ్య భేదాలను తెంచి ధార్మిక రాజకీయ ఆర్థిక హక్కులను కల్పించి నూతన సమసమాజ ఒరవడికి శ్రీకారం చుట్టి నేటి ఈ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. జ్ఞానమే గురువు, ఆచారమే లింగం, దేహమే దేవాలయం, స్త్రీ పురుష భేదం లేదు, శ్రమకు మించిన సౌందర్యం లేదు, పనిని మించిన దైవం లేదు, కష్టాన్ని మించిన భక్తి లేదు, భక్తి కన్న సత్ప్రవర్తనే ముఖ్యమని చేసే పనిలో దేవుడిని చూసే మార్గాన్ని చూపించి 'కాయకమే కైలాసం' అనే కొత్త ఒరవడికి నాంది పలికారు మహాత్మ బసవేశ్వరులు. లింగాయత ధర్మం ఓ విప్లవాత్మకమైన మత రూపం. అప్పటి దాకా ఉన్న చాందసవాదాన్ని తుడిచిపెట్టేందుకు శివుడి మూడోకంటి నిప్పురవ్వలా దూసుకొచ్చిన ఓ శతఘ్ని బసవణ్ణ. మనుషులంతా ఒక్కటే కులాలు, ఉపకులాలు లేవు. సమాజంలో ధర్మం పేరిట దురాచారాలను చూసి ఇవన్నీ స్వార్థపరుల సృష్టి అంటూ అప్పటి సమాజంలోని లోపాలపై సమరభేరి మ్రోగించిన సాంఘిక విప్లవకారుడు బసవణ్ణ. సర్వసమానత్వమే శాంతికి మూలమని మానవ కళ్యాణం కోసం ప్రతిభా సంపన్నమైన స్వతంత్ర సమాలోచనలు చేసిన మొదటి వ్యక్తి బసవణ్ణ. నేటి మన పార్లమెంటరీ వ్యవస్థతో సమానమైన అనుభవ మంటపాన్ని బసవేశ్వరులు ఆనాడే స్థాపించి అందులో జాతి, కుల, వర్గ, వర్ణ భేదాలు లేకుండ అందరికి సమాన అవకాశం కల్పించిన అపూర్వ ప్రజాస్వామ్య వాది బసవణ్ణ.బసవణ్ణ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. 2015లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ అధికారికంగా బసవేశ్వర జయంతిని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం బసవేశ్వరుడి జయంతిని ఏటా అధికారికంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ట్యాంక్ బండ్‌పై బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్ లింగాయత్ జాతి గౌరవాన్ని మరింత పెంచారు. అటు కేంద్ర ప్రభుత్వం లింగాయత్‌లను నిర్లక్ష్యానికి గురి చేస్తోంది. లింగాయత్‌లను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చమని కేసీఆర్ ప్రభుత్వం నుంచి అనేకమార్లు ప్రతిపాదనలు పంపారు. కేసీఆర్ ఆదేశానుసారం లింగాయత్ లను ఓబీసీ జాబితాలో చేర్పించేలా.. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడిగా నేను ఎంపీ బీబీ పాటిల్‌తో కలిసి గత డిసెంబర్ 22న ఢిల్లీలోని కేంద్ర బీసీ కమిషన్ ముందు తెలంగాణలో లింగాయత్‌ల సామాజిక, ఆర్థిక రాజకీయ వెనుకబాటుతనం గురించి నివేదించడం జరిగింది. ఓబీసీలో చేర్చడానికి అన్ని అర్హతలు లింగాయత్ సమాజానికి ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా లింగాయత్‌లను ఓబీసీలలో చేర్చాలి.

# 'పంటల ప్రణాళిక'లో రైతు భాగస్వామ్యం

రాష్ట్రవ్యవసాయంపై ఇటీవల జరిగిన సమీక్షలో రెండు మంచి మాటలు వెలువడ్డాయి. జిల్లాల స్థాయిలో పంటల ప్రణాళికలను తయారు చేయాలని, వానాకాలం సీజనులో కూడా వరి సాగును తగ్గించాలని ఈ మాటల సారాంశం. ఇవి రెండూ ఆహ్వానించాల్సిన విషయాలు. కోటి ఎకరాల మాగాణం, పుష్కలంగా నీళ్లున్నాయి అనే భ్రమాజనిత మాటలకు రైతులను గురిచేయకుండా ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటల గురించి మాట్లాడడం మంచి పరిణామం. ఈ ప్రకటనను తప్పుపడుతూ ప్రతిపక్షాలు యాగీ చేయడం కూడా మానుకోవాలి. నియంత్రిత సాగు రైతుల స్వేచ్ఛకు ఆటంకమనీ, రైతులకు తమ ఇష్టమొచ్చిన పంటను వేసుకునే అవకాశం ఉండాలనీ చెప్పే మాటలు ప్రపంచీకరణ యుగంలో అత్యంత ప్రమాదకరం. రైతు కుటుంబం స్వంత వినియోగం కోసమే పంటలు పండించుకుంటే వాళ్ళ స్వేచ్ఛకు ఏ ఆటంకమూ ఉండదు. కానీ రైతులు కేవలం మార్కెట్ కోసం పంట సాగు చేస్తున్నప్పుడు, అంతర్జాతీయ, జాతీయ మార్కెట్ల స్వభావాన్ని, అక్కడి ఒడిదుడుకులను కూడా అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కాకుండా, బడా కంపెనీల కోసం ఎగుమతి దిగుమతి విధానాలు రూపొందిస్తున్నప్పుడుబీ ప్రభుత్వ సంస్థలు కేవలం ఒకటి రెండు పంటలనే ఎంఎస్‌పికి సేకరిస్తూ మిగిలిన పంటలను మార్కెట్ శక్తులకు ప్రైవేట్ వ్యాపారులకు వదిలేస్తున్నప్పుడుబీ మరీ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత లేనప్పుడు... ప్రభుత్వమూ రైతాంగమూ కలసి రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేసుకోవడం ఎప్పుడూ ఆరోగ్యకరమే.అయితే ఈ పంటల ప్రణాళిక తయారుచేసేటప్పుడు జిల్లా స్థాయిలో అధికారులంతా సమావేశమై పాత ఆలోచనా ధోరణినే ఉపయోగిస్తే ప్రయోజనం లేదు. ఈ ప్రక్రియలో రైతులను భాగస్వాములను చేయాలి. ముఖ్యంగా రైతులను, గ్రామీణ మహిళలను సంఘటితం చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు, మండల మహిళా సమాఖ్యల నాయకులను మండల స్థాయిలో ఈ చర్చల ప్రక్రియలో భాగస్వాములను చేయాలి. పంటల మార్పిడికి వాళ్ళు చెప్పే సమస్యలను సావధానంగా వినాలి. అడవి జంతువుల బెడదతో సహా ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏ నిర్దిష్ట చర్యలు తీసుకోవాల్సి ఉంటుందో కూడా చర్చించాలి.వాతావరణంలో మార్పులను, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను, వాటి ఫలితంగా ప్రతి ఏటా పెరుగుతున్న ప్రకృతి వైపరీత్యాల సమాచారాన్ని కూడా అధికారులు, శాస్త్రవేత్తలు రైతు ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔెూ%)లో అమెరికా, బ్రెజిల్ లాంటి దేశాలు భారత దేశ వ్యవసాయానికి వ్యతిరేకంగా లేవనెత్తుతున్న వివాదాలు, కేంద్ర ప్రభుత్వ ఎగుమతి దిగుమతి విధానాలు భారతదేశ రైతులపై చూపుతున్న దుష్ప్రభావాలు లాంటి అంశాలను కూడా రైతుల అవగాహనలో ఉంచాలి. ఈ అవగాహన వ్యవసాయ అధికారులలో లేకుండా, ఈ ప్రక్రియను ఇలా కొనసాగించకుండా, రైతులకు ఈ విషయాలు బోధించడం, వారిని పంటల మార్పిడికి ఒప్పించడం అసాధ్యం. వీటితో సమాన ప్రాధాన్యత కలిగిన అంశం ఇంకొటి ఉంది. ఆయా పంటల సాగులో రైతులకు అయ్యే సమగ్ర ఉత్పత్తి ఖర్చులకూ, పంట అమ్మకం ద్వారా వచ్చే ఆదాయానికీ మధ్య ఉన్న వ్యత్యాసం గురించి లోతైన చర్చ జరగాలి. పంటల మార్పిడి గురించి బయట వాళ్ళు ఎన్ని కబుర్లు చెప్పినా, రైతు 'ఒక పంట సాగు చేస్తే తనకు ఎంత లాభం వస్తుంది, నికరంగా చేతికి ఎంత మిగులుతుంది' అనే అంశం గురించి తప్పకుండా ఆలోచిస్తాడు. రైతులు అన్ని పంటలూ మానేసి వరి, పత్తి పంటల వైపు మళ్లడానికి, అనేక ఇతర కారణాలతో పాటు, ఎంఎస్‌పితో ప్రభుత్వ సేకరణ, మిగిలిన పంటలతో పోల్చినప్పుడు ఈ రెండు పంటలలో నికర మిగులు ఎక్కువగా ఉండడం అనేవి ముఖ్యమైన కారణాలు. ప్రతి ఏటా 23 పంటలకు ఎంఎస్‌పి ప్రకటించే సిఏసిపి సంస్థ తెలంగాణలో 202122 సంవత్సరానికి వివిధ పంటల సాగు ఖర్చులను లెక్కించి నికర మిగులును కూడా తేల్చింది. ఈ సంస్థ నివేదిక ప్రకారం పంట సాగు ఖర్చు (ఏ2 ం ఎఫ్‌ఎల్)ను, ప్రకటించిన ఎంఎస్‌పి నుండి తీసి వేస్తే, ఆయా పంటల సగటు దిగుబడులను బట్టి ప్రతి ఎకరానికి వరిలో రూ. 13,666, జొన్నలో రూ. 4,375, మొక్క జొన్నలో రూ. 13,260, రాగుల్లో రూ. 5,404, కందిలో రూ. 6,638, పెసరలో రూ. 5,941, మినుములో రూ. 8,495, వేరు శనగలో రూ. 15,863, సోయాబీన్‌లో రూ. 9,298, పొద్దు తిరుగుడులో రూ. 6,015, నువ్వుల్లో రూ. 1,948, పత్తిలో రూ. 13,557 మిగులుతాయి. సిఏసిపి అంచనా వేసిన సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2) ప్రకారం లెక్క వేస్తే, వివిధ పంటల్లో కేవలం 523 నుంచి 7,010 రూపాయలు మాత్రమే మిగులుతాయి. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ అంచనా ఖర్చు ప్రకారం అయితే ఒక్క పెసరలో తప్ప, వరి, పత్తి సహా మిగిలిన అన్ని పంటల్లోనూ రైతులు నికర నష్టాలనే మూటగట్టుకుంటున్నారు. పైగా సిఏసిపి చెప్పిన ఈ నికర మిగులు ఉండేది రైతులకు రాష్ట్ర సగటు దిగుబడులతో సమానంగా పంట పండి, ఆయా పంటలకు ఎంఎస్‌పి అందినప్పుడు మాత్రమే. ఏ కారణం చేతనైనా అంత పంట పండకపోయినా, రైతులకు ఎంఎస్‌పి రాకపోయినా నికర నష్టాలే మిగులుతాయి. ప్రస్తుతం వరి, పత్తి పంటలను ఎంఎస్‌పితో ప్రభుత్వ శాఖలు సేకరిస్తున్నాయి కనుక, ఆ పంటల వైపే రైతులు వెళుతున్నారు. మిగిలిన పంటలు వేసిన రైతులు నష్టపోతూ నిరాశలో కూరుకుపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించకుండా, రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసే అవకాశమే లేదు. పైగా ఈ సమస్యకు పరిష్కారం స్థానిక, జిల్లా వ్యవసాయ అధికారులు చూపించలేరు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాలలో విధాన నిర్ణయం తీసుకుంటే తప్ప పంటల ప్రణాళిక అనుకున్నట్లుగా ముందుకు పోదు. అంటే ఒక రైతు కుటుంబానికి, ఒక ఎకరం సాగులో ఎక్కువ మిగులు ఉండే పంటలతో పోల్చినప్పుడు సమానంగా కనీస మిగులు ఉండేలా ఈ నిర్ణయాలు ఉండాలి. అంటే దిగుబడి తక్కువ, ఖర్చు ఎక్కువ అయ్యే కొన్ని పంటలకు ప్రత్యేక బోనస్ ఇవ్వాలి. దీనికోసం రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలి. నాఫెడ్, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు కొన్ని పంటలను సేకరించడానికి పూనుకోవాలి.కొన్ని పంటలను స్థానికంగా రైతు సహకార సంఘాలు సేకరించుకుని నేరుగా మార్కెట్ చేసుకోవడానికి వీలుగా, ఆయా సహకార సంఘాలకు వర్కింగ్ క్యాపిటల్ కూడా సమకూర్చాలి. ఈ సహకార సంఘాల ఆధ్వర్యంలో గిడ్డంగులు, శీతల గిడ్డంగులు లాంటి మౌలిక వసతులు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయగలిగితే, ఆయా జిల్లాలలో అన్ని పంటలకు అవసరమైన వసతులు సమకూరినట్లు అవుతుంది. వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు వేయాలంటే, ఆయా పంటలకు నాణ్యమైన విత్తనాలు తక్కువ ధరలకు దొరకాలి. రాష్ట్ర విత్తన కార్పొరేషన్, హాకా లాంటి సంస్థలు, రైతు సహకార సంఘాలు, ఎఫ్‌పిఓల ద్వారా ఈ విత్తనాలను సకాలంలో రైతులకు అందించడానికి చర్యలు చేపట్టాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల గురించి మాట్లాడుతూనే, రెండు ప్రమాదకర ప్రకటనలను చేసింది. ఒకటి రాష్ట్రంలో పత్తి విస్తీర్ణాన్ని పెంచడం. రెండు ఇరవై లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడం. మన రాష్ట్రంలో పత్తి దిగుబడి బాగా వచ్చే భూములు 2025 లక్షల ఎకరాలకు మించి లేవు. మిగిలిన భూములన్నీ లోతు తక్కువ నేలలు. ఆయా భూములు నిస్సారమైనవి. నీటిని పట్టి ఉంచే గుణం లేనివి. నీళ్ళు ఎక్కువ అవసరమయ్యే పత్తి లాంటి పంటలను, విద్యుత్ అవసరమయ్యే బోర్లు, ఎత్తిపోతల పథకాల నీళ్ళతో పండించాలని అనుకోవడం సరైంది కాదని ఇప్పటికే నాబార్డ్ అధ్యయనం తేల్చి చెప్పింది. అలాగే, ఆయిల్ పామ్ సాగుకు సంవత్సరంలో 12 నెలలూ విస్తరించేలా 15001800 మిల్లీ మీటర్ల వర్షపాతం, 8590 శాతం గాలిలో తేమ, సాధారణంగా 2530 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు అవసరం. ఇవన్నీ సమకూరే మండలాలలో ఆయిల్ పామ్ సాగు చేయవచ్చు. మిగిలిన చోట్ల ఆ పంట రిస్కులో పడుతుంది.వానా కాలంలో కూడా వరి విస్తీర్ణం తగ్గించుకోవడంతో పాటు, మన రాష్ట్రంలో ప్రజలు రోజువారీ బియ్యంగా వినియోగించే వరి రకాలనే రైతులు పండించేలా ప్రోత్సహించడం అవసరం.

# ఈనెల 9 న "చలో అమరావతి" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నరసరావుపేట.మే 3.(ప్రజాపాలన ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీన చలో అమరావతికార్యక్రమంలో సిపిఐ శ్రేణులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సిపిఐ పల్నాడుజిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన 9 వ తేదీ "ఛలో అమరావతి" వాల్ పోస్టర్ ను మంగళ వారం విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులు అంబానీ, అదానీ లకు కొమ్ము కాస్తున్నారని. ఫలితంగా కార్పొరేట్ శక్తుల సంపాదన పెరిగి లక్షల కోట్ల రూపాయలకు చేరినదని. అయినను ఇంకా వారికి బ్యాంకు రుణాలు రద్దు చేస్తున్నారని ఇది దేశ ఆర్థిక వినాశకర విధానాలకు మూలం అన్నారు. సామాన్యులు వాడుకునే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పెట్రోల్ డీజిల్




గ్యాస్ ధరలకు అడ్డూ అదుపు లేకుండా పెంచుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను, చెత్త పన్ను, నీటి పన్ను, కరెంట్ ఛార్జీలు, బస్సు చార్జీలు, వంట నూనెలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. సామాన్య మానవులు జీవించే పరిస్థితి భారంగా మారిందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పేద ప్రజలపై అధిక ధరలు, పన్నుల భారాన్ని మోపే రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈనెల 9వ తేదీన "చలో అమరావతి" నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని పార్టీ శ్రేణులు ప్రజలు తరలివచ్చి ప్రభుత్వానికి నిరసన తెలియజేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, సిపిఐ నరసరావుపేట ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు వైదన వెంకట్, చిన్న సైదా, యు.రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ సామాజిక వర్గాన్ని తాకట్టు పెట్టిన మంత్రి వేణు గోపాల కృష్ణ రాజీనామా చేయాలి : జనసేన శెట్టిబలిజ నాయకులు



పి గన్నవరం,ప్రజా పాలనా ప్రతినిధి : పి గన్నవరంనియోజకవర్గ శెట్టి బలిజ జనసేన నాయకులు ఆధ్వర్యంలో పిగన్నవరం జనసేన మండలాధ్యక్షులు వాసంసెట్టి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అయిన కుడుపూడి చిట్టబ్బాయి సంస్మరణ సభలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ వైసిపి నేత టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ముందు మోకరిల్లి మా శెట్టి బలిజ జాతి ఎల్లప్పుడూ మీకు రుణపడి ఉంటుంది అని అనడం శెట్టి బలిజ సామాజిక వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, శెట్టిబలిజ వర్గాన్ని అవమానపరిచే విధంగా ఉందని అన్నారు. నిరంతరం శెట్టిబలిజ సామాజికవర్గం అభ్యున్నతికి కృషి చేసి అసువులు బాసిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తితో చాలా ఆత్మస్థైర్యం గా అన్ని విభాగాల్లో ముందుకు పోతున్న శెట్టిబలిజ జాతిని వైసిపి పార్టీ కి తాకట్టు పెట్టి కించపరిచిన మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ శెట్టిబలిజ సామాజికవర్గానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని.తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శెట్టి బలిజ సామాజిక వర్గం నుండి మంత్రులుగా పనిచేసిన కుడుపూడి ప్రభాకర్ రావు, పిల్లి సుభాష్ చంద్రబోస్... మొదలైన నాయకులు ఏనాడు శెట్టిబలిజ జాతిని అగౌరవపరిచే విధంగా నడుచుకో లేదని, వారు ఎల్లప్పుడూ శెట్టిబలిజ జాతి కోసం పోరాడే వారిని అటువంటిది మంత్రి పదవి చేపట్టిన మీరు శెట్టి బలిజ సంక్షేమానికి ఏమి కృషి చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట జనసేన మండలాధ్యక్షులు దొమ్మేటి సాయికృష్ణ.మామిడికుదురు మండలం పెదపట్నం గ్రామ సర్పంచ్ గుబ్బల దుర్గ.దొడ్డవరం ఎంపీటీసీ వాసంశెట్టి వెంకటరమణ.అంబాజీపేట శెట్టిబలిజ అభ్యున్నతి సంఘ మాజీ అధ్యక్షులు మట్టపర్తి సోమేశ్వరరావు పితాని వెంకటేశ్వర్రావు పితాని రామకృష్ణ గండి పోటీ నర్సింహమూర్తి వాసంశెట్టి గోవింద్ గుబ్బల శివ శంకర్ బైరి శెట్టి శంకర్ మునిని భాస్కర్రావు.మట్టపర్తి శ్రీనివాస్ కాంద్రేగుల సాయిబాబు బొక్క సోమేశ్వరరావు,మట్టపర్తి వెంకటరమణ అంబాజీపేట, మామిడికుదురు, పి గన్నవరం మండలాల జనసేన శెట్టిబలిజ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట మే 3 ప్రజాపాలన ప్రతినిధి:పవిత్ర రంజా న్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరు లకు టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల నేపథ్యంలో ముస్లింలు గత నెల రో జు లుగా ఉపవాస దీక్షలు చేస్తున్నారు. సోమవారం రాత్రి ఆకాశంలో నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలు ముగిశాయి. సోమవారం రాత్రి ముస్లింలు నెలవంకను చూసి ఈద్ ముబారక్(పండుగ శుభాకాంక్షలు) తెలు పుకున్నారు పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరు ల తో తాతయ్య ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ము స్లిం స్వర్ణకారులు ఏర్పాటుచేసిన చలివేంద్రం ను సం దర్శించి ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ చేసినా రు ఈద్గా వద్ద షెడ్డు (మూసా ఫర్ ఖానా) ఏర్పాటు చే యడం కోసం శ్రీరామ్ తాతయ్య శ్రీరామ్ చిన్నబాబు సుమారు లక్షన్నర వరకు ఖర్చయ్యే షెడ్డు ( ముసా ఫ ర్ ఖానా) వారి సొంత నిధులతో నిర్మిస్తామని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయ కులు %డ% మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ సత్తా ర్, విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మదర్ సాహెబ్, జామి యా మసీదు మాజీ ప్రెసిడెంట్ షేక్ అన్వర్, మాబ్మియ, అ స్లాం, షేక్ అక్బర్, షేక్ నూరుద్దీన్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను



జగ్గయ్యపేట మే 3 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని బలుసుపాడు రోడ్డు ఈద్గా నందు ప్రత్యేక నమా జులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యు లు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలకు సోదరీ సోదరీమణులకు అందరికీ రంజాన్ శుభా కాం క్షలు తెలియజేసారు,అనంతరం నెల రోజుల పాటు ఎంతో భక్తితో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చే స్తారని రంజాన్ రోజున ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రా ర్థనలు చేసుకునే ఈ ఈద్గా అభివృద్ధి మరియు ప్రహరీ గోడ కు 10 లక్షల రూపాయలను వర్ఫ బోర్డు నిధులు నుం చి విడుదల చేయిస్తామని, ముస్లిం పెద్దలు ఇంకా ఏ మైనా సహాయం కావాల్సి వచ్చిన మా దృష్టికి తీసు కుని రావాలని, రంజాన్ మాసం మొత్తం ఎంతో కఠోర ఉపవాస దీక్షలు చేసిన వారందరికీ ప్రత్యేక శుభాకాం క్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అక్బర్ ఖాన్, యువజన నాయకులు జు బేర్, హాస్పిటల్ కమిటీ సభ్యులు అక్బర్ ఖాన్, కో ఆప్ష న్ సభ్యులు ఖాదర్, సైదా, జిలాని,జానీ, మత పెద్దలు ఖాజా మొహిదీన్, మహమ్మద్ అలీ, ఇబ్రహీం తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ ఐ వై ఎఫ్ వ్యవస్థ దినోత్సవం



నరసరావుపేట.మే 3 (ప్రజాపాలన ప్రతినిధి) : ఏఐవైఎఫ్ వ్యవస్థ దినోత్సవం సందర్భంగా 63 వ సంవత్సరం ఘనంగా సిపిఐ ఆఫీస్ వద్ద మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ 1959 సంవత్సరం మే 3 తేదీన వాడు సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ పునికి పుచ్చుకుని ఏఐవైఎఫ్ ఆవిష్కరించబడింది 18 సంవత్సరాలు నిండిన యువకునికి ఓటు హక్కు కల్పించిన ఘనత ఏ ఐ వై ఎఫ్ ఈనాడు యువతంతా అంతా చెడు వ్యసనాలకు బానిసై మద్యం మత్తులో పాన్ పరాగ్ గుట్కా విచ్చలవిడిగా యువతంతా పెడతావు పడతా ఉంది సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాలు సాధిస్తామని ఈ కార్యక్రమంలో సంపత్, సురేష్, పటాసు జగన్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ డ్రామాలు ప్రజలు నమ్మరు



ఉండి, మే 3 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో దూసుకుపోతుంటే ప్రజాదరణ చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నేతలు బురద జల్లుతున్నారని బాదుడే బాదుడు కార్యక్రమంతో పనీపాట లేక పిచ్చిపట్టి గ్రామాలలో తిరుగుతున్నారని ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలపాటి ప్రభావతి వెంకటరామరాజు మండిపడ్డారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తెదేపా నేతల డ్రామాలను ప్రజలు నమ్మరని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలతో పాటు మరి కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేశారని వారు తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఓటమి భయంతో ప్రజలను మభ్యపెట్టేందుకు తెదేపా నేతలు అధికార దాహంతో కొత్త డ్రామాలకు తెరలేపారని వారి డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు. తెదేపా నేతలు చేస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమం ప్రజల్లో పూర్తిగా విఫలమైందని పెట్రోల్, డీజిల్ ,వంటగ్యాస్ పై ధరలు పెరిగితే కేంద్రాన్ని ప్రశ్నించడం పోయి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని వారు దుయ్యబట్టారు. కేంద్ర పరిధిలో ఏముంటాయో కూడా తెలియని తెదేపా నాయకులను చూస్తుంటే జాలి వేస్తుందని ఇది వారి అవివేకానికి నిదర్శనమని వారు ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించవలసిన ప్రతిపక్షం అధికార పక్షంపై అభాండాలు వేయడం సరికాదని రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంమని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల ముందు కపట నాటకాలు ఆపేయాలని లేనిపక్షంలో 2024 ఎన్నికల్లో 23 స్థానాలు కూడా ఉండవని మళ్లీ ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలవుతుంటే తెదేపా నేతలు చూడలేక పోతున్నారని వారికి కంటిమీద కునుకు పట్టడంలేదని ఇకనైన పద్ధతులు మార్చుకోకపోతే ఆ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు హెచ్చరించారు.

## వసతులు కల్పిస్తున్నాం..వైద్యసేవలు మెరుగుపడాలి



సత్తెనపల్లి: ప్రజాపాలన: ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వసతులు రోజులకు సరిపడా మెరుగుపరిచామని, ఆక్సిజన్ పాటలు విద్యుత్ సౌకర్యం ట్రాన్స్ఫార్మర్ మొదలైన అన్ని వనరులు కల్పించామని వీటికి తగినట్లుగా వైద్యులు ఉత్తమ సేవలు అందించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు మంగళవారం ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ త్వరగా బిగించాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ విభాగానికి అవసరమైన ఇన్వర్టర్ కొనుగోలు అని సూచించారు. వీలైనన్ని రక్త పరీక్షలు హాస్పిటల్లో ఉచితంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హాస్పటల్లో ప్రాంగణం మొత్తం స్వచ్ఛత మెరుగుపడాలని, కార్పొరేట్ హాస్పిటల్ పద్ధతిలో రోగులకు సేవలు అందించాలని సూచించారు. వైద్యశాలలో రక్తనిధి కేంద్ర పనితీరును, నిల్వ సామర్థ్యాలను, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు, ఇతర ఆపరేషన్లకు అత్యవసర సమయాల్లో రక్తం సరఫరాను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్తం కోసం ఎవరు ఇతరులను ఆశ్రయించే పని ఉండకూడదన్నారు.హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ సహకారంతో సుమారు లక్ష రూపాయలు విలువగల క్యాల్షియం టాబ్లెట్ లు మంత్రివర్యులు చేతుల మీదుగా సూపరింటెండెంట్ వెంకట్రావు కి అందజేశాఅదేవిధంగా సత్తెనపల్లి వివిధ ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్ల సహకారంతో సుమారు లక్ష రూపాయలు విలువగల మార్చురీ బాక్స్ ను అందించారు.. తదనంతరం అభివృద్ధి కమిటీ, నాయకుల ఆధ్వర్యంలో మంత్రివర్యులు రాంబాబు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో , వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ,ఆర్ ఎమ్ ఓ శోభారాణి, కమిటీ సభ్యులు ఖాజా, డా.రాజమోహన్ రెడ్డి,వైద్య సిబ్బంది ఉన్నారు.

## నరసరావుపేట ఏపీఎస్ ఆర్టీసీ డిపో లో హెవీ డ్రైవింగ్ శిక్షణ 9వ బ్యాచ్ ప్రారంభం




నరసరావుపేట.మే 3(ప్రజాపాలన ప్రతినిధి) :ఏ పీ ఎస్ ఆ ర్టీ సీ.నరసరావుపేట డిపో లో నరసరావుపేట. పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పట్టణ మరియు గ్రామాల లోని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగిన (కారు మరియు జీప్) డ్రైవర్ సోదరులకు విజ్ఞప్తి .
మన నరసరావుపేట డిపో నందు తొమ్మిదవ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం 9 బ్యాచ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ స్కూల్ ప్రారంభించడం జరిగినది ఈ డ్రైవింగ్ స్కూల్ నందు ఇప్పటివరకు. 7 బ్యాచ్ లు శిక్షణ పూర్తి చేసుకుని 8 బ్యాచ్ శిక్షణ జరుగుచున్నది. 9 వ బ్యాచ్ అతి త్వరలో ప్రారంభించబడును 9 వ బ్యాచ్ కొరకు అడ్మిషన్స్ ప్రారంభిస్తున్నాము కావున శిక్షణ పొందుట కొరకు. మీ యొక్క పేరు నమోదు చేయించుకోవలసినదిగా కోరుచున్నాము. సీట్లు పరిమితం ఒక్కొక్క బ్యాచ్ కి. 16 మంది మాత్రమే మా డ్రైవింగ్ స్కూల్ యొక్క ప్రత్యేకతలు ప్రతిరోజు ఒక గంట వాహనం యొక్క వివిధ భాగాల గురించి వాటి పనితీరు గురించి వివిధ రకాల రోడ్ల గురించి రోడ్ల పైన ఉండే పెయింటింగ్ మార్కుల గురించి రోడ్ల ప్రక్కన ఉండే సైన్ బోర్డులను గురించి రోడ్ల ప్రక్కన ఉండే సిగ్నల్ బోర్డుల గురించి సవివరంగా చెప్పబడును అలాగే ప్రతిరోజు ప్రాక్టికల్ గా ప్రతి ఒక్కరిచేత పది నుండి పదిహేను కిలోమీటర్లు బస్సును నడిపించబడున మావద్ద వీడియో విజువల్స్ ద్వారా ప్రమాదాలు జరిగే తీరు చూయించి వాటి నివారణ కొరకు సవివరంగా చెప్పబడును అలాగే మా గ్యారేజీ నందు సుదీర్ఘ అనుభవం కలిగిన మెకానిక్ లచే వాహనం యొక్క విడిభాగాలు అన్ని చూపిస్తూ వాటి యొక్క పనితీరు మరియు వాటి సామర్థ్యం గురించి సవివరంగా చెప్ప బడును మరియు ఘాట్ రోడ్ నందు ఎటువంటి భయం లేకుండా నడుపుటకు కొండవీడు ఘాట్ రోడ్డు నందు మరియు కోటప్పకొండ ఘాట్ రోడ్డు నందు వారి చేత స్వయంగా నడిపించబడున ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నరసరావుపేట డిపో మేనేజర్ మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన. ఫోన్ నెంబర్లు... 9959225428::7382896038.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన వేల్పుల రవికు మార్ దంపతులు



పెనుగంచిప్రోలుమే 3ప్రజా పాలన ప్రతినిధి: శ్రీ తిరు పతమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుగుతూ ఉం టాయి అలాగే ఈ సంవత్సరం కూడా ఎంతో వైభ వం గా అమ్మవారి తిరణాల మహోత్సవాలు గ్రామ సర్పం చ్ వేల్పుల పద్మ కుమారి వైకాపా సీనియర్ నాయ కులు రవికుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిపిం చారు ఈ మహోత్సవానికి ప్రజలు విరివిగా పా ల్గొం టారు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చే శారు అయితే తిరునాళ్ల మహోత్సవం పూర్తి అయిన మరుసటి రోజు నుంచి భక్తులు వదిలివెళ్లినమున్నే రులోని భక్తులు వదిలి వేసిన చెత్త ,కోళ్లవ్యర్థా లు,గుడ్డలు,చివరి రోజు మంగళవారం రోజున మేజర్ గ్రా మ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, కార్యద ర్శి నల్లాని వెంకట నరసింహారావు, గ్రామాభివృద్ధి కమి టీ చైర్మన్ వేల్పుల రవికుమార్ దగ్గరవుండి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా గ్రామము లోని పురవీధులను సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామ పంచాయతీ తిరునాళ్ళ సందర్భంగా కనబర్చిన అ త్యుత్తమ పనితీరు కు మేధావులు విద్యావంతులు ప్ర జలు తమ అభినందనలు తెలియజేస్తున్నారు

## ఉద్యోగ మేళా పోస్టర్ విడుదల చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటమే 3 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని, మున్సిపల్ కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ కో-అర్డినేటర్ వేములకొండ తిరుపతి రావు అధ్వర్యం లో గుంటూరు జిల్లాలో జరగబోయే ఉద్యోగ మేళా పో స్టర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయ భా ను విడుదల చేశారుఈ సందర్భంగా అయన మాట్లా డుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి క ల్పన లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 7,8 తేదీ లో గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమం జరుగుతుందని, కావున జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు మ రియు వైసీపీ సోషల్ మీడియా సభ్యులు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నరేండ్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం...

## నిరూపించ లేకపోతే మంత్రి విడదల రాజీనామా చేస్తారా..? పత్తిపాటి సవాల్



చిలకలూరిపేట: నా కుటుంబ సభ్యులు ఏ విందులో పాల్గొన్నారో నిరూపిస్తే రాజకీయాలకు గుడ్ బాయ్ చెబుతామని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేటలోని పత్తిపాటి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంత్రి విడదల రజిని పై ఘాటుగా విమర్శలు చేశారు.మా కుటుంబ సభ్యులు ఏ విందులో పాల్గొన్నారో మీరు నిరూపించ లేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేస్తారా...? రాజకీయాల నుంచి తప్పుకుంటారా అంటూ ప్రత్తిపాటి సవాల్ విసిరారు..తనపై కుటుంబ సభ్యులపై నిత్యం ఎన్నో అసత్య ప్రచారాలు అబద్ధాలు లేనిది ఉన్నట్లుగా చూపించి అధికారంలోకి వచ్చారన్నారు. చిలకలూరిపేట శాసనసభ్యురాలు తెలుగుదేశం పార్టీలోకి చేరకముందు ఎక్కడున్నారు వారు ఏం చేస్తున్నారో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరికీ తెలునన్నారు. తెలుగుదేశం పార్టీ లోకి చేరి ఇక్కడ మహానాడులో డయాస్ పంచుకొని ఒక పథకం ప్రకారం తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు తెచ్చి ఇక్కడ నాయకులతో ఎన్నో మాయమాటలు అబద్ధాలు చెప్పి నమ్మించి మోసం చేశారన్నారు.తెలుగుదేశం పార్టీకి ఏ విధంగా చేస్తే డ్యామేజ్ అయితే తెలుసుకొని విస్తృత స్థాయిలో వారికి కావాల్సిన విధంగా మలుచుకొని వైఎస్ఆర్ సిపి లోకి వెళ్లి మా తెలుగుదేశం పార్టీ నాయకులకూ ఎన్నో మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో100 బుల్లెట్లు ఇస్తాము కార్లు ఇస్తాము ఉద్యోగాలు ఇస్తామనిమా కంపెనీలో అంటూ ఎన్నో మాయమాటలు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని పత్తిపాటి తీవ్రంగా విమర్శించారు.తనపై కుటుంబ సభ్యుల పై నిత్యం తప్పుడు ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడుమంత్రి కూడా అయ్యారు... సంతోషమే కాదనటం లేదు... మంత్రి అయి దగ్గర నుంచి రాష్ట్రంలో జరుగుతున్న మానభంగాలు అరాచకాలపై స్పందించకుండా నా పైన కుటుంబ సభ్యుల పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఒక టీవీ9 ఛానల్ లోచూపించారు. మీరేదో విందులు వినోదాలు చేస్తుంటే మా కుటుంబ సభ్యులు వచ్చారు అని నిరూపిం చండి... లేకపోతే మీరు మీమంత్రి పదవికి రాజీనామా చేయండి అంటూ డిమాండ్ చేసారు ప్రత్తిపాటి..

# కేటీఆర్ పిట్టకథలు కు ఏపి మంత్రులు సమాధానం చెప్పలేరా..?



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: అయ్యను మించిన కొడుకు కేటీఆర్ అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ చమత్కరించారు. ఈ మధ్య అనేక సభలు సమావేశాల్లో తెలంగాణా మంత్రి కేటీఆర్ పిట్టకథల ఉపన్యాసాలు గుప్పిస్తున్నారని, నా స్నేహితుడు ఆంధ్ర వెళ్ళాడు అక్కడ విద్యుత్ లేదు, రోడ్లు లేవు అని నోటికొచ్చిన గాలి కబుర్లు చెబుతు కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని, కేటీఆర్ కారు కూతలుకు ఏపి మంత్రులు సరైన సమాధానం చెప్పకుండా పంచదార పూత విమర్శలు గుప్పిస్తున్నారని, ఆంధ్రుడు అనే కమ్మిట్మెంట్ గాని, రాష్ట్ర అభిమానం గాని నేటి ఆంధ్ర మంత్రుల్లో కనబడకపోవటం విచారకరమని, తెలంగాణా ప్రజల్లో విశ్వసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టి, కేసీఆర్ కుటుంబం తెలుగు రాష్ట్రాల మధ్య మరో చిచ్చు పెట్టె కుట్రలకు ఆజ్యం పోస్తున్నారని,పిట్టకథలతో రాజకీయ కాలక్షేపం చేసిన అనేకమంది రాజకీయ అడ్రస్ గల్లంతయ్యిందనే విషయం కేటీఆర్ యాదుంచుకోవాలని, ఈ మధ్య కేటీఆర్ ఉపన్యాసాల్లో అధికారం కోల్పోతామనే భయం, బెరుకు కనపడుతున్నాయని ఆయన గుర్తు చేసారు.ఏపి తెలంగాణా లో ప్రజా మంత్రులు లేరని, హరికథ, బుర్రకథ, భజన సంఘాల్లో పనిచేసిన వారే మంత్రులుగా కొనసాగుతున్నారని, ప్రజా సంక్షేమం కోసం గాని, ప్రజా భద్రత కోసం గాని, కనీస వసతులు, కనీస సౌకర్యాల కోసం గాని మాట్లాడే వారు లేకపోయారని, రెండు రాష్ట్రాల మంత్రులు పప్పు బెల్లాల కబుర్లు తో పాలనను కలుషితం చేస్తున్నారని, ఆదాయాలను సృష్టించటం చేతకాని ఈ ప్రభుత్వాలకు పాలన సాగించే అర్హత లేదని, ప్రజల జీవితాలను ఊబిలోకి దింపే విధంగా అప్పులతో అఘాదం సృష్టిస్తున్నారని,వీరి పాలనలో జరిగిన ఏ ఒక్క గొప్ప అభివృద్ధి అయినా వీరు చూపగలరా అని,వీరి పాలన ప్రజలను అడుక్కు తినే స్థాయికి దిగజారుస్తున్నారని, ఆర్థిక సంక్షోభంలో ప్రమాద స్థాయికి రెండు రాష్ట్రాలు వున్నాయని ఇప్పటికే ఆర్థిక నిపుణులు,స్వయంగా ప్రధాన మంత్రితో సహా హెచ్చరికలు జారీచేశారని, ప్రజలు అప్రమత్తంగా వుండి తెలుగు రాష్ట్రాల ప్రజలను ప్రజలే కాపాడుకోవాలని ఆయన తెలిపారు.కేసీఆర్ పాలనలో మెజార్టీ తెలంగాణా ప్రజలకు తినటానికి బువ్వలేదని, తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం కోసం త్యాగాలు చేసి తెలంగాణా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ కారులు నేడు ఉద్యోగ ఉపాధి మార్గాలు లేక అలమటిసున్నారని, తెలంగాణా రాష్ట్రాన్ని సాధించిన అమరవీరుల కుటుంబాలు నేడు కడు దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంగా వున్నప్పుడు తెలంగాణా, ఆంధ్ర ప్రజల శ్రమతోను, మేధస్సు తోను అభివృద్ధి చెందిన హైదరాబాద్ ను అభివృద్ధి గా చెప్పుకోవటం కేసీఆర్, కేటీఆర్ ల అజ్ఞానానికి నిదర్శనమని, తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించిన నుండి కేసీఆర్, కేటీఆర్ కుటుంబ పాలనా దోపిడి తప్ప అభివృద్ధి సాధించినది ఏమి లేదని, కేసీఆర్ అబద్దాలతో హేట్రిక్ కొడుతుంటుంటే కేటీఆర్ అజ్ఞానంతో టిఆర్ఎస్ పార్టిని శాసిస్తున్నారని,కేసీఆర్ ముత్తాతలు ఆంధ్ర నుండి సిద్దిపేట వలసొచ్చినప్పుడే హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న నగరం అని కేసీఆర్, కేటీఆర్ ఆ విషయాలు మరిచి హైదరాబాద్ ను వీరే అభివృద్ధి పరిచినట్టు మత్తు మాటలు మాట్లాడటం అజ్ఞాన చర్యగా భావించాలని, తెలంగాణా పౌరుల త్యాగాలను, పోరాట పటిమను కేసీఆర్ కబ్జా చేసి తెలంగాణా సాధకుడిగా కల్పిత చరిత్రను సృష్టించుకున్నారని , కేసీఆర్ అబద్దాలను కేటిఆర్ వారసత్వంగా తీసుకుని ప్రాంతీయ విభేదాలకు ఆజ్యం పోసే కుట్రలు చేస్తున్నారని, తెలంగాణా రాష్ట్రంలో పోడు భూములను సైతం వదలకుండా టీఆరెఎస్ సర్కార్ ప్రజలను వేధింపులకు గురి చేస్తుందని, అక్రమ కేసులతో ప్రజా ఉద్యమ కారులను హింసిస్తునారని , పాలన చేతకాని కేసీఆర్ రెండు తెలుగు రాష్ట్ర ప్రజల మధ్య అఘాదం సృష్టిస్తున్నారని, అభివృద్ధి పై దృష్టి సారించకుండా వివాదాలు, హింసాత్మకమైన ఘటనలే కేసీఆర్, కేటీఆర్ ల రాజకీయ ఎజెండా గా పాలిస్తున్నారని ఆయన ఎద్దేవా చేసారు. కేసీఆర్ మడత మాటలు సృష్టికి, వాస్తవాలకు విరుద్ధంగా వుంటాయని, కరోనా హైదరాబాద్ రాదని,హైదరాబాద్ లో కరోనా వైరస్ ను బొంద పెడతామని, కరోనా వైరస్ ను ఎదుర్కోవటానికి అవసరమైతే మాస్క్ పెట్టకుండా కేసీఆర్, టిఆర్ఎస్ ఎమ్మెల్యే లు గ్రామాల్లోకి ఉరుకుతాం అని నోటికొచ్చిన మాటలుతో గారడీ చేసారని , కరోనా తెలంగాణా సరిహద్దుల్లోకి రాదని, ఈ విషయం కేసీఆర్ కు ఒక సైంటిస్ట్ చెప్పినట్టుగా నిండు శాసనసభలో మాట్లాడటం కేసీఆర్ అజ్ఞానానికే చెల్లుతుందని,తెలంగాణా రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి దళితుడే నని ప్రకటించి తనను తాను ముఖ్యమంత్రి గా ప్రకటించుకున్న చరిత్ర కేసీఆర్ దని ఆయన గుర్తు చేసారు. సిద్దిపేట సిద్ధాంతాన్ని మొత్తం తెలంగాణా రాష్ట్రం పై రుద్దాలనుకోవటం కేసీఆర్, కేటీఆర్ లకు చెల్లదని, ఫెడరల్ ఫ్రెంట్ పేరుతొ దేశం మొత్తం తిరుగుతానని ప్రగతి భవన్ కు పరిమితమైన కేసీఆర్ కారణంగా తెలంగాణా రాష్ట్రం ప్రతిష్ట దేశ వ్యాప్తంగా మంటగలిచిపోయిందని, శరద్ పవర్ ను రాష్ట్రపతి గా చూడాలని, స్టాలిన్, మమత, శిబుషోరన్ లను పొగడ్తలతో ముంచెత్తినా కనీసం కేసీఆర్ కు కుర్చీ కూడా వేయలేదని, సోనియా గాంధీ ని, తెలంగాణా ప్రజలను మోసం చేసినంత సులువు కాదు జాతీయ నాయకులును మోసగించటం అని కేసీఆర్ కు అర్ధం అయ్యి ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యారని, కేసీఆర్ బలం అంత హైదరాబాద్ లోఎమ్ ఐ ఎమ్ పార్టి అని, తెలంగాణాలో అధిక శాతం ప్రజలు కేసీఆర్ పోకడలకు, అబద్దాలకు వ్యతిరేకం అని, ఢిల్లీలో మేధావులు సదస్సు పెడతా అంటు కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ సొమ్మును వందల కోట్లల్లో ఖర్చు చేసి ఖరీదైన ప్రచారం పొందినా కేసీఆర్ ను జాతీయ స్థాయిలో ఎవ్వరు నమ్మలేదని, హైదరాబాదిలును బ్లాక్మయిల్ చేస్తు, భయపెడుతు వేధిస్తు అవసరానికి తగ్గట్టు కేసీఆర్, కేటీఆర్ లు రాజకీయ లబ్ది పొందుతున్నారని, కరోనా సమయంలో వైద్య సేవలు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ వెళ్లే అంబులెన్స్ లను మానవత్వం మరచి చెక్ పోస్టుల వద్ద ఆపి రోగుల ఆరోగ్య ప్రమాదాలకు కారకులైయ్యారని, ఎమ్ ఐ ఎమ్ అధినేత ఓవైసీ ప్రోద్బలంతో హైదరాబాదీలును భయపెడుతున్నారని, కేసీఆర్ రాత్రికి రాత్రి దేశ్ కి నేత జానతకి జనార్దన్ అయ్యిపోవాలని, కేసీఆర్, కేటీఆర్ లు ఢిల్లీ పైత్యం తో ఆంధ్ర, తెలంగాణా ల్లో అలజడి సృష్టిస్తున్నారని, ఈ మధ్య సిద్దిపేట సిద్ధాంతుల సూచనలతో కలలు కంటున్నారని, కేసీఆర్ స్ఫూర్తితో కేటీఆర్ రాజకీయాలు చేస్తే రానున్న రోజుల్లో కేటీఆర్ రాజకీయ చిరునామా గల్లంతు అవ్వటం ఖాయమని ఆయన హెచ్చిరించారు. కేసీఆర్, కేటీఆర్ విమర్శలను తిప్పికొట్టడంలో ఆంధ్ర నేతలు వ్యూహాత్మకంగా వైఫల్యం చెందుతున్నారని, హైదరాబాద్ లో ఆస్తులను, వ్యాపారాలను అభివృద్ధి పరుచుకోవటానికి ఆంధ్ర ప్రయోజనాలను కేసీఆర్ రాజకీయ లబ్ధికి ఆంధ్ర నేతలు తాకట్టు పెడుతున్నారని, కేసీఆర్, ప్రస్తుత ఆంధ్ర నేతల కారణంగా తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల అభివృద్ధి సర్వనాశనం అయిపోతుందని, ఇరు రాష్ట్ర ప్రజలు మేల్కొని ఐఖ్యత తో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ సంపన్న రాష్ట్రాలు గా ఎదుగుదాం అని, అందుకు ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేయాలని, కేసీఆర్, కేటీఆర్, ప్రస్తుత ఆంధ్ర ప్రధాన రాజకీయ పక్షాలకు బుద్ధి చెప్పాలని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సభకు ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివిఆర్ మూర్తి,లంక దుర్గా ప్రసాద్ , సిమ్మా దుర్గారావు,ఎండి హుస్సేన్,వర్ధనపు శరత్ కుమార్, దుద్దె సురేష్,పిల్లాడి ఆంజనేయులు, మట్టపర్తి తులసి, ముప్పన రమేష్, కొల్లి సత్యనారాయణ, వట్టి శ్రీనివాస్, కారుమూరి శిరీష, కారుమూరి యుగంధర్, వల్లి శ్రీనివాసరావు, వాడాపల్లి జ్యోతిష్, రెడ్డి స్వర్ణలత, కోట సుశీల తదితరులు పాల్గొనియున్నారు.

## పామర్రు లో రంజాన్ పర్వదినం వేడుకలు



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే03:టౌన్ లో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులతో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా, వారితో పాటు ముస్లిం మైనారిటీ సంఘం నాయకులు, నియోజకవర్గ నాయకులు,మండల, పామర్రు టౌన్ నాయకులు పాల్గొన్నారు.

# వన్స్‌మోర్ మోడీ

(మొదటి పేజీ తరువాయి)



తీసుకునేవారని కాంగ్రెస్‌ను ఉద్దేశించి విమర్శించారు. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మోడీ ఈ విమర్శలు చేశారు. గత 8 ఏళ్లలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ. 22 లక్షల కోట్లను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి బదిలీ చేసిందని ఆయన చెప్పారు. నూతన భారతం లక్ష్యాన్ని నిర్దేశించుకుందిఅంకితభావంతో ముందుకు దూసుకెళ్లాలని నూతన భారత్ సంకల్పించిందన్నారు. 21వ శతాబ్దం భారత్‌కు చాలా ముఖ్యమైనదన్నారు. సరైన లక్ష్యంతో ముందుకెళ్లాని భారత్ నిర్ణయించింది. లక్ష్యాన్ని తీర్మానం చేసుకుంటే దేశం సరికొత్త బాటలో పయనిస్తుందని ఆకాంక్షించారు. సవ్యదిశలో పయనించి లక్ష్యాలను అందుకోవాలని అభిలాషించారు. గడిచిన 8 ఏళ్లలో భారత్ అన్ని రంగాల్లోనూ వేగవంతమైన పురోగతిని సాధించిందని ప్రధాని మోడీ చెప్పారు. జీవన ప్రమాణాలు, ఉపాధి, విద్యలో నాణ్యత, సులభతరం వ్యాపారం, ఉత్పత్తుల నాణ్యత, ప్రయాణంలో నాణ్యత పెరిగాయని అన్నారు. నూతన భారతం భవిష్యత్ భద్రత గురించి ఆలోచించదు. సవాళ్లు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటుంది. ఆవిష్కరణలకు సంసిద్ధంగా ఉందని ఆయన ఆకాంక్షించారు. 2014 సమయంలో కేవలం 200-400 స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. కానీ ప్రస్తుత భారత్‌లో స్టార్టప్‌ల సంఖ్య 68 వేలకుపైమాటే. డజన్‌కుపైగా యూనికార్న్‌లు ఉంటున్నాయని ఆయన చెప్పారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



పిట్టలవానిపాలెం - ప్రజాపాలన (మే -03): పవిత్ర రంజాన్ పర్వదినం వేడుకలను పిట్టలవానిపాలెం మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని చందోలు శివారు నదిముల్లపాలెంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దీంతో ఈద్గా ప్రాంగణం అంత సందడి వాతావరణం నెలకొంది.నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు మంగళవారం పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కులమతాలకు అతీతంగా ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## ముస్లిం సోదరుల అతి పవిత్రమైన పండుగ రంజాన్

### మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 3 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాల యం నందు మంగళవారం నాడు ఉదయం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూముస్లింల పవిత్ర గ్రం థం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన రంజాన్ మా సంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. ఇస్లాంలో అంటరానితనం లేదు. రాజు, రైతు, ధనిక, పేద, జాతి, వర్గ బేధాలు లేకుండా అందరూ ఒకరి కొ కరు భుజానికి భుజం, పాదానికి పాదం కలిపి నమా జుకై రోజుకు ఐదు సార్లు నిలబడి విశ్వమానవ సోదర భావాన్ని చాటుతారన్నారుప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ అల్లాహ్ అనుగ్రహం అనునిత్యం ఉండాలని, మీ జీ వితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండా లని కోరుకున్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పా ర్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ కరిముల్లా, తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంటరీ అధ్య క్షులు షేక్ కరీముల్లా,మైనారిటీ నాయకులు, పట్టణ తెదేపా నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఈ రంజాన్

### ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ మే 3ప్రజాపాలన ప్రతినిధి:పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు పట్టణంలోని ఈద్గా, పెద్ద మసీదు, మక్కా మసీద్, ప్రార్థనా మందిరాలను సందర్శించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ రస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమాన త్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పం డుగని, అల్లా దీవెనలతో ప్రజలకు, ప్రపంచ మానవా ళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సో దర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వారితో పాటు హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబ శివరావు, పార్టీ మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 03: గుడివాడ పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని పలు మసీదులలో నిర్వహించిన రంజాన్ ప్రార్థనల్లో వేలాదిగా ముస్లిం సోదరులు పాల్గొన్నారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలో విశిష్టత కలిగిన బంటుమిల్లి రోడ్డులోని మియాఖాన్ మజీద్ లో నిర్వహించిన రంజాన్ ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా మానవాళి ఉండాలని ఆకాంక్షిస్తూ ముస్లింలు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. మతగురువులు సయ్యద్ చాన్ రజా ఖురాన్ సందేశాన్ని బోధించి, రంజాన్ పండుగ గొప్పతనాన్ని తెలియచేశారు. ప్రపంచంలోని ముస్లిం సోదరులందరూ నేడు ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నారని , అల్లా కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మత గురువులు చాన్ రజా ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఎంతో ప్రాముఖ్యమైన రంజాన్ మాస ఉపవాసాలు, ప్రత్యేక ప్రార్థనలు విజయవంతంగా జరిగేందుకు సహకరించిన పలు ప్రభుత్వ శాఖల అధికారులకు, ప్రజానీకానికి మైనార్టీ నాయకులు షేక్ బాజీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియా ఖాన్ మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి వలి,పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సభకు 10వేల మందితో వెళుతున్నాం

## మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల బ్యూరో, మే03, ప్రజాపాలన: వరంగల్ లో ఈనెల 6వ న జరుగనున్న కాంగ్రెస్ జాతీయ అధినేత రాహుల్ గాంధీ బహిరంగ సభకు మంచిర్యాల జిల్లా నుంచి పదివేల మంది కార్యకర్తలు తరలి వెళ్లనున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కిక్కిరా ల సురేఖతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 బస్ లు, 500 కార్లు, రైలు మార్గం ద్వారా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సభకు తరలి వెళ్లనున్నట్టు చెప్పారు. రాహుల్ గాంధీ బహిరంగ సభ రైతులకు భరోసా ఇచ్చే సభ అని అన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లక్షా 25 వేల కోట్ల రూపాయలు ఎరువులు విత్తనాలకు సబ్సిడీగా ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కేవలం 60 వేల కోట్లు కేటాయించి ప్రచారాన్ని మాత్రం అదరగొడుతోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వ్యవసాయ రంగం కుంటుపడుతుందని మండిపడ్డారు. పెట్టుబడులు పెరిగి పోగ మద్దతు ధర మాత్రం రైతులకు లభించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యలన్నీ పాలకుల హత్య లేనని ఆయన తెలిపారు. స్వామినాథన్ కమిషన్ చేసిన సూచనలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్,, పెట్రోల్,, డీజిల్ ధరలు పెంచడం వల్ల సామాన్యుని బతుకు భారంగా మారిందని ఆయన అన్నారు. మూడెకరాల భూమిని ఇస్తామని ప్రకటించిన రాష్ట్రప్రభుత్వం సెంటు భూమి పంపిణీ చేయలేక పోయిందని ఆయన విమర్శించారు. దళిత బంధు పథకం ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారికి చేస్తున్నారని ఆరోపించారు. ఎల్లంపల్లి ప్రాణహిత నీరును ఇతర జిల్లాలకు మళ్ళించి జిల్లాకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే మాకు భరోసా ఉంటుందని ప్రజల్లో నమ్మకం కలుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదారి తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఉప్పలయ్య, మహిళ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సంజీవ్, కౌన్సిలర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బానేష్,జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ వడ్డే రాజమౌళి , నస్పూర్ పట్టణ అధ్యక్షులు బండారి సుధాకర్, మహిళ పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత, డీసీసీ ఉపాధ్యక్షులు రాజేశ్వర రావు, దండేపల్లి మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, లక్షెట్టిపేట మండల అధ్యక్షులు రమేష్, తోంగల మల్లేష్ మరియు కౌన్సిలర్స్, ఎంపీటీసీ లు, సర్పంచులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు



ఇబ్రహీంపట్నం, మే 03(ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రంలోని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు వేసవిలో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ నేమూరి లతా సత్యనారాయణ అన్నారు మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఇబ్రహీంపట్నం ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోచింగ్ క్యాంపును సర్పంచ్ లతా సత్యనారాయణ ఎం పి టి సి తిమ్మని రాములు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిరాల గణేష్ , ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజు ,కరాటే శిక్షకుడు అవినాష్ ప్రారంభించారు. 14 ఏళ్లలోపు వయసు గల బాలబాలికలు 30 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులకు సూచించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక, వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని వ్యాఖ్యానించారు.

## కోరుట్ల పట్టణంలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



కోరుట్ల, మే 03 (ప్రజాపాలన ప్రతినిధి):పవిత్ర రంజాన్ వేడుకలను మండలం అంతటా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు కోరుట్ల పట్టణ శివారులోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలోని ఈద్గా మైదానాల్లోకి ఉదయమే చేరుకుని ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనెందుకు వేలాదిగా తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. గత రెండేళ్లుగా కోవిడ్ 19 ఆంక్షల కారణంగా మైదానాల్లో ప్రార్థనలకు దూరంగా ఉన్నా ముస్లిం సోదరులు ఈసారి వేడుకలను ఈద్గా మైదానంలో ఘనంగా నిర్వహించుకున్నారు.ముస్లిం సోదర సోదరీమణులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ కోరుట్ల పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ఈద్గాహ్ వద్దకు చేరుకొని మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అల్లమయ్య గుట్ట ప్రాంతంలోగల ఈద్ గాహ్ వద్ద పోలీసులు ప్రత్యేకబందోబస్తు నిర్వహించారు.

## రంజాన్ పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన షేక్ మదర్ వలి



మేడిపల్లి, మే 3 (ప్రజాపాలన ప్రతినిధి): రంజాన్ పండుగను పురస్కరించుకుని దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ బుడే సాహెబ్ తనయుడు షేక్ మదర్ వలి ఉప్పల్లో ఆయన నివాసం ఆవరణలో పారిశుధ్య కార్మికులకు బట్టలు, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల శివా రెడ్డి, మందముల్ల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని షేక్ బుడే సాహెబ్ తనయుడు షేక్ మదర్ వలి కుటుంబ సభ్యులతో కలిసి పారిశుధ్య కార్మికులకు బట్టలు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ దివంగత కాంగ్రెస్ నాయకులు షేక్ బడేసాహెబ్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కొన్నేళ్లుగా రంజాన్ పండుగను పురస్కరించుకుని బుడే సాహెబ్ పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారని, అదే సంప్రదాయాన్ని బుడే సాహెబ్ తనయుడు షేక్ మదర్ వలి కొనసాగించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యలక్ష్మీ,బొట్టు రాజేష్, బోరంపేట కృష్ణ, కొంపల్లి బాలరాజు, కాలేరు జైనవీన్, ఆవులగడ్డ శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ ,మురళి ,వీరేందర్ ,రమేష్ గౌడ్ ,సుశీల,అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఈ ఆర్థిక సంవత్సరంలోనే గోలేటి లో నూతన ఉపరితల గని ప్రారంభం: బెల్లంపల్లి జి ఎం, సంజీవరెడ్డి



బెల్లంపల్లి మే 3 ప్రజా పాలన ప్రతినిధి:ఈ ఆర్థిక సంవత్సరంలోనే రెబ్బెన మండలం గోలేటిలో నూతన ఉపరితల గనిని ప్రారంభించే అవకాశముందని, బెల్లంపల్లి ఏరియా జిఎం, జి, సంజీవ రెడ్డి తెలిపారుగోలేటి లోని జి ఎం కార్యాలయంలో మంగళవారం నాడు తన చాంబర్లో ఏప్రిల్ నెలలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత లపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెలలో నిర్దేశించిన 3. 50 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికిగాను 2. 38 మిలియన్ టన్నులు సాధించిందని, ఇప్పటివరకు 1027 సీపీఆర్ఎస్ఎస్ మెడికల్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని, హెచ్బీఎల్ ఐఆర్ఎస్ 154, మెడికల్ అన్ఫిట్ 266 మంది కార్మికులు ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, డివై పీఎం తిరుపతి, పర్సనల్ మేనేజర్ లక్ష్మణరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మహాత్మా బసవేశ్వర 889 జయంతి వేడుకలు



రాయికల్, మే 03(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ సమీపంలో గల (మైతాపూర్ రోడ్డు)వాటర్ ట్యాంక్ దగ్గర వీరశైవ లింగాయత్ సంఘం రాయికల్ ఆధ్వర్యంలో జరిగే శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహం వద్ద జరిగే శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలకు రాయికల్ పురపాలక సంఘం చైర్మన్ మోర హనుమాన్లు పాల్గొని బసవేశ్వరుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా అధికారికంగా నిర్వహిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం వీరశైవ లింగాయత్ ఆత్మగౌరవ భవనం కోసం10కోట్ల విలువైన స్థలాన్ని కేటాయించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాయికల్ సంఘం అధ్యక్షులు జ పువార్ మాధవ్, షట్కర్ విట్టల్ బస్వరాజ్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. మరియు తహసిల్దార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి, పద్మయ్య, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి , గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులుగా సి. మల్లేశ్వరుడు నియామకం



మే 3, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులుగా సి. మల్లేశ్వరుడు నియమితులయ్యారు. స్టేట్ కో.ఆర్డినేటర్ బలరాం , సి. మల్లేశ్వరుడును నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. సి. మల్లేశ్వరుడు నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేసారు.

## కోరుట్లలో రంజాన్ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల,మే 03 (ప్రజాపాలన ప్రతినిధి):ముస్లిం సోదర సోదరీమణులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని ఈద్ గాహ్ వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ధనిక,బీద తారతమ్యం లేకుండా సహృదయాలతో సద్భావనలతో ఎప్పటిలాగే ఆలింగనం చేసుకుని జువ్వాడి కృష్ణా రావు మరియు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుల కృష్ణా ప్రసాద్, కల్లూరు రసూల్, బన్న రాజేశం,పట్టణ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీలు ఎంభేరి సత్య నారాయణ, చిట్మెల రంజిత్ గుప్తా, జాగిలం భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మ్యాదరి లక్ష్మణ్ వాసం అజయ్ లు పాల్గొన్నారు.

## పార్స్ పుంగనూరు అసెంబ్లీ అధ్యక్షులుగా షేక్ రెడ్డి బాషా నియామకం



మే 3, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పుంగనూరు అసెంబ్లీ అధ్యక్షులుగా షేక్ రెడ్డి బాషా నియమితులయ్యారు. ఈ మేరకు స్టేట్ కో.ఆర్డినేటర్ బలరాం , షేక్ రెడ్డి బాషాను పుంగనూరు అసెంబ్లీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. షేక్ రెడ్డి బాషా నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేసారు.

## కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మనెంట్ చెయ్యాలి

### సిఐటియు నాయకుల డిమాండ్




బెల్లంపల్లి మే 3 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, కార్మికులకు కనీసవేతనాలు, అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని సోమవారం ఆసుపత్రి వద్ద నిరసన ప్రదర్శన చేశారు, అనంతరం నాయకులు మాట్లాడుతూకనీస వేతనాలు చెల్లించకుండా ఆరు వేల నుండి 8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, అదికూడ నెలనెల చెల్లించడం లేదని,దీనివలన కార్మికులు,వారి కుటుంబ సభ్యులు అనేకఇబ్బందులుపడుతున్నారని అన్నారు, సమాన పనికి, సమాన వేతనం అమలు చెయ్యాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా సంవత్సరాలు, గడిచిపోతున్నా కూడ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చెయ్యడం లేదని, ఇప్పటికైనా ఉద్యోగ భద్రత కల్పించి ,కనీస వేతనాలు ఇవ్వాలని లేనిపక్షంలో భవిష్యత్తులో,సి ఐ టి యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చెయ్యడం జరుగుతుందని వారు హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంకె రవి, దాసరి రాజేశ్వరి, గొడిసెల చంద్రమౌళి, చిప్ప కుర్తి కుమార్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ జూడ్స్ చర్చి భూమి అన్యాక్రాంతం

### హైదరాబాద్ చర్చి డయాసిస్ సొసైటీ చాన్సలర్ ఫాదర్ విక్టర్




వికారాబాద్ బ్యూరో 03 మే ప్రజాపాలన : సెంట్ జూడ్స్ చర్చి భూమి అన్యాక్రాంతం అవుతుందని హైదరాబాద్ చర్చి డయాసిస్ సొసైటీ చాన్సలర్ ఫాదర్ విక్టర్ ఆరోపించారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్ఏపి కళాశాలకు ఎదురుగా 3 ఎకరాల 27 గుంటల భూమి కలదని పేర్కొన్నారు. ఆలంపల్లి గ్రామ వాస్తవ్యుడైన వడ్ల రాములుకు చెందిన భూమిని ఫాదర్ రాయప్ప కొని సెంట్ జూడ్స్ చర్చి పేరిట మార్చారని వివరించారు. సెంట్ జూడ్స్ చర్చికి సంబంధించిన భూమిలో కొందరు ఆక్రమణదారులు షెడ్ నిర్మించి, మొక్కలు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారని స్పష్టం చేశారు. అక్రమంగా ఆక్రమించిన భూమిలో విద్యుత్ కనెక్షన్ ఎలా ఇవ్వగలిగారని ఆయన ప్రశ్నించారు. చర్చి సొసైటీకి చెందిన భూమిని అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని ఫాదర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ చార్లెస్, ఫాదర్ ఆరోగ్యం, ఫాదర్ఆనంద్, ఫాదర్ ఆరోగ్య రెడ్డి, ఫాదర్ సుందర్, ఫాదర్ అలెక్స్, ఫాదర్ గ్రీన్వే, ఫాదర్ఆరోగ్య స్వామి, ఫాదర్ వినయ్, ఫాదర్ మైఖేల్, జివికె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ



ఇబ్రహీంపట్నం, మే 03( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని ఇబ్రహీం పట్నం, వర్ష కొండ గోదూర్, కొండాపూర్ లో ఈద్గా వద్ద ఈద్ -ఉల్- ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మస్జీద్ ఇమామ్ అబ్దుల్ రహమాన్ గారు ప్రత్యేక పార్థనలు చేసారు. ఈకార్యక్రమములో మస్జీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ యాసీన్, షేక్ వాహబ్, మహమ్మద్ నాసిరొద్దీన్ ,షేక్ ఖదీర్ సలీం, ఇబ్రహీం, ఇస్మాయిల్, బాబు, నజీర్, అమీర్, సాయి భూషణ్, ఇంతయ్స్, చాంద్ పాషా. కమిటీ సభ్యులు యువకులు చిన్నారులు పాల్గొన్నారు నమాజ్ అనంతరం ఈద్గా వద్ద గ్రామా సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ మరియు దొంతుల శ్యామల తుకారం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకట్, ఎంపిటిసి తిమ్మని రాములు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.




# ఇక సముద్రంలో వేట మొదలెడుతున్న సూర్య!



మొదటి నుంచి కూడా సూర్య విభిన్నమైన కథలను .. పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. తెరపై తాను కొత్తగా కనిపించడానికీ .. తన పాత్ర ఎప్పటికీ ప్రేక్షకుల మనసులో నిలిచిపోవడానికి ఆయన ఎంత కష్టమైనా పడతాడు. వైవిధ్యభరితమైన కథలను చేయడానికి సూర్య తపించిపోతాడనడానికి నిదర్శనంగా 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' .. '24' .. ' సెవెంత్ సెన్స్' వంటి సినిమాలు కనిపిస్తాయి. ఒక వైపున కల్పిత కథలతో పాటు మరో వైపున యథార్థ సంఘటనలకు కూడా కథా రూపాన్నిస్తూ ఆయన ముందుకు వెళుతున్నాడు. ఈ నేపథ్యంలో వచ్చిన 'ఆకాశం నీ హద్దురా' .. 'జై భీమ్' వంటి సినిమాలు ఆయనకి ప్రశంసలను తెచ్చిపెట్టాయి. ఇక ప్రస్తుతం ఆయన బాలా దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి సిద్ధమవుతున్నాడు. తమిళనాట విలక్షణ దర్శకుడిగా బాలాకి పేరు ఉంది.ఆయన ఎంచుకునే కథలు .. వాటిని ఆయన తెరపై ఆవిష్కరించే పద్ధతి డిఫరెంట్ గా ఉంటాయి. గతంలో ఆయన సూర్యతో చేసిన సినిమాను ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. అందువల్లనే ఆయన అడిగిన వెంటనే సూర్య డేట్స్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది.సూర్య – బాలా కాంబినేషన్లో రూపొందుతున్న ఈ సినిమా సముద్రం నేపథ్యంలో నడుస్తుందట. ముఖ్యంగా సెకండ్ పార్టు అంతా కూడా సముద్రంపైనే ఉంటుందని అంటున్నారు. ఆ కథ ఏమై ఉంటుంది? సూర్యను బాలా ఎలా చూపించనున్నాడు? అనేది ఆసక్తికరంగా మారింది.మొత్తానికి ఇద్దరూ కలిసి ఒక ప్రయోగమైతే చేయనున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలు సందడి చేయనున్నారు. ఒక కథానాయికగా ఐశ్వర్య రాజేశ్ ను .. మరో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమాతోనే కృతి శెట్టి కోలీవుడ్ లో అడుగుపెడుతోంది.ఇక సూర్య వెట్రిమారన్ వినిపించిన ఒక కథకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా చెబుతున్నారు. మొదటి నుంచి కూడా ఈ ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఇద్దరూ కలిసి పని చేశారు కూడా. ఈ సినిమాను కూడా సాధ్యమైనంత త్వరగా పట్టాలెక్కించే పనిలోనే సూర్య ఉన్నాడు. ఆ తరువాత ఆయనతో మరో సినిమా చేయడానికి సుధా కొంగర సిద్ధంగానే ఉన్నారు. సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతున్న ఆమె ఈ సారి సూర్య కోసం ఒక డిఫరెంట్ లైన్ ను రెడీ చేసినట్టుగా చెబుతున్నారు. మొత్తానికి ఎప్పటిలానే సూర్య వరుస ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్నాడన్న మాట.

# బిగ్ సర్ప్రైజ్ ప్లాన్ చేసిన టీమ్ "మేజర్"

అడివి శేష్ హీరోగా శశి కిరణ్ తిక్క దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం మేజర్. బయోగ్రాఫికల్ యాక్షన్ డ్రామా గా వస్తున్న ఈ చిత్రం ను మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్ జీవితం లోని నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. సోని పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఎంటర్ టైన్మెంట్స్ మరియు %ఖ౦౦% మూవీస్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం లో శోభిత ధూళిపాళ, సాయి మంజ్రేకర్ లేడీ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా, ప్రకాష్ రాజ్ కీలక పాత్ర లో నటిస్తున్నారు.ఈ చిత్రం ను త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన ప్రమోషన్స్ ను షురూ చేయనుంది. తాజాగా సోషల్ మీడియా ద్వారా హీరో అడివి శేష్ లేటెస్ట్ అప్డేట్ ను వెల్లడించారు. త్వరలో మేజర్ చిత్రానికి సంబంధించిన సర్ప్రైజ్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




# అవతార్ 2 ట్రైలర్ కోసం పోటెత్తిన జనం?

దాదాపు దశాబ్దం క్రితం విడుదలైంది అవతార్. వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద రికార్డ్ బ్రేకింగ్ హిట్ చిత్రంగా సంచలనాలు సృష్టించింది. దానికి ముందే ఈ మూవీ ట్రైలర్ వెబ్ లో సునామీని తలపించింది. విజువల్ మాయా ప్రపంచం అంటే ఏమిటో ప్రపంచానికి క్లారిటీగా చెప్పింది ఈ మూవీనే. ప్రజల్లో మ్యాడ్ నెస్ క్రియేట్ చేసిన గొప్ప చిత్రంగా నిలిచింది. అవతార్ స్ఫూర్తితో ఆ తర్వాత ఎన్నో ఫ్రాంఛైజీలు గొప్ప విజువల్ ఫీస్ట్ ని అందించాయి. ఇప్పుడు అలాంటి గ్రేట్ ఫ్రాంఛైజీ నుంచి సీక్వెల్ వస్తోంది. డిసెంబర్ లో అవతార్ 2 రిలీజ్ కి వస్తోంది. అంతకుముందు అవతార్ ట్రైలర్ ని వీక్షించేందుకు జనం థియేటర్లకు క్యూకడుతుండడం ఆసక్తికరం.డిస్నీ సంస్థ ఎంతో తెలివిగా ఈ వారంలో విడుదలకు సిద్ధమవుతున్న డాక్టర్ స్ట్రేంజ్ మూవీతో అవతార్ ట్రైలర్ ని కేవలం థియేటర్లలో మాత్రమే విడుదల చేస్తోంది. డిస్నీ తాజా చిత్రం మల్టివర్స్ ఆఫ్ మ్యాడ్ నెస్ లో డాక్టర్ స్ట్రేంజ్ అడ్వాన్స్ బుకింగ్ లు భారతదేశంలో రికార్డులను బద్దలు కొట్టడం ఖాయమన్న చర్చ






సాగుతోంది. టికెట్ల బుకింగ్ పూర్తి స్వింగ్ లో సాగుతోందని టాక్. మార్వెల్ – జేమ్స్ కామెరాన్ అభిమానుల ఉత్సాహాన్ని మరింతగా పెంచేందుకు అవతార్ 2 టీజర్ ట్రైలర్ ను ఇదే థియేటర్లలో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేసారు. ది మార్వెల్ బిగ్-టికెట్ ఎంటర్ టైనర్ తో ప్రత్యేకంగా అవతార్- ది వే ఆఫ్ వాటర్ ట్రైలర్ ని రిలీజ్ చేస్తుండడం ఆసక్తిని పెంచుతోంది. ఈ నెల 6 నుంచి డాక్టర్ స్ట్రేంజ్ మూవీ భారతదేశంలో మల్టీప్లెక్స్ ఆడియెన్ కి ట్రీటివ్వనుంది.డాక్టర్ స్ట్రేంజ్ కి .. అవతార్ ది వే ఆఫ్ వాటర్ ప్రివ్యూ జోడించారని .. మే 6న థియేటర్లలో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారని ఇంతకుముందే సినిమా కాన్ ఈవెంట్లో ఖరారు చేయడం ఉత్కంఠను పెంచింది. ఇప్పుడు డాక్టర్ స్ట్రేంజ్ ఈ వారంలో విడుదలకు సిద్ధమవుతున్నందున పెద్ద బ్లాక్ బస్టర్ అయ్యేలా అవతార్ ట్రైలర్ ప్రచారం కలిసొస్తోందట.డాక్టర్ స్ట్రేంజ్ విజువల్ ట్రీట్తో పాటు జేమ్స్ కామెరూన్ దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సీక్వెల్ అవతార్ 2 టైటిల్ ను డిస్నీ వెల్లడించింది – గత వారం సినిమాకాన్ లో ప్రదర్శించిన అవతార్ 2 మొదటి 3%ఐ% టీజర్ ట్రైలర్ ని.. ప్రస్తుతం లాస్ వెగాస్ – సీజర్ ప్యాలెస్ లో జరుగుతున్న సినిమా థియేటర్ యజమానుల వార్షిక సమావేశంలోనూ ప్రదర్శించారు. ప్రఖ్యాత హాలీవుడ్ మీడియా డెడ్ లైన్ వివరాల ప్రకారం.. అవతార్: ది వే ఆఫ్ వాటర్ పార్ట్ 1 ముగింపు సంఘటనల తర్వాత ఒక డికేడ్ తర్వాత కథ మొదలవుతుందట. జేక్ – జో సల్దానా- నేయితిరి జీవితాలలో తదుపరి అధ్యాయాన్ని తెరపై చూపిస్తున్నారు. సుల్లీ కుటుంబం కథను చెప్పడంతో మూవీ ప్రారంభమవుతుంది. జేక్-నేయితిరి వారి పిల్లలు వారిని అనుసరించే ఇబ్బందులు.. ఒకరినొకరు సురక్షితంగా ఉంచుకోవడానికి వారు పడే శ్రమ.. ఇతర ప్రమాదకర సమాజం నుంచి సజీవంగా ఉండటానికి వారు చేసే పోరాటాలు .. వారు అనుభవించే విషాదాలు ఇవన్నీ రెండో భాగంలో తెరకెక్కించారు.మేము ఎక్కడికి వెళ్లినా ఈ కుటుంబం మాకు కోట అనే డైలాగ్ కి తగ్గట్టుగా థీమ్ రన్ అవుతుందట.

# ఈద్ స్పెషల్ గా సరికొత్త అప్డేట్ తో వచ్చిన రామారావు..!

మాస్ మహారాజా రవితేజ హీరోగా నూతన దర్శకుడు శరత్ మండవ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న యాక్షన్ థ్రిల్లర్ "రామారావు ఆన్ డ్యూటీ". ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.మరోవైపు మేకర్స్ దూకుడుగా సినిమా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రామారావు..' స్పెషల్ పోస్టర్స్ – టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలానే మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'బుల్ బుల్ తరంగ్' కు అద్భుతమైన స్పందన లభించింది.ఈ క్రమంలో నేడు ఈద్ ను పురస్కరించుకుని అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ 'రామారావు ఆన్ డ్యూటీ' నుంచి స్పెషల్ పోస్టర్ ను వదలడమే కాదు.. ఓ సరికొత్త అప్డేట్ తో వచ్చారు. సినిమాలోని 'సొట్ట బుగ్గల్లో' అనే రెండో పాటను మే 7న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇదొక డ్యాన్స్ నంబర్ అని తెలుస్తోంది.ఈ సందర్భంగా రంజాన్ పండక్కి తగ్గట్టుగా రిలీజ్ చేయబడిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. రవితేజ ఒక మసీదు ముందు నుండి తన అంబాసిడర్ కారు వైపు నడుచుకుంటూ వస్తున్నాడు. ఇందులో మాస్ రాజా కూల్ అండ్ స్టైలిష్ గా కనిపిస్తున్నారు.వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న 'రామారావు ఆన్ డ్యూటీ' చిత్రంలో రవితేజ డిప్యూటీ కలెక్టర్ గా కనిపించనున్నారు. దివ్యాంశ కౌశిక్ మరియు రజిషా విజయన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. వేణు తొట్టెంపూడి కీలక పాత్ర




పోషిస్తున్నారు. నాజర్ – సీనియర్ నరేష్ – పవిత్ర లోకేష్ – 'సర్పట్ట' జాన్ విజయ్ – చైతన్య కృష్ణ – తనికెళ్ల భరణి – రాహుల్ రామ కృష్ణ – ఈరోజుల్లో శ్రీ – మధు సూదన్ రావు – సురేఖ వాణి తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు.

# కొరటాల ఆచార్య లానే అట్లీతో ఖాన్ మూవీ?

ఇటీవలే విడుదలై ఫ్లాప్ టాక్ తెచ్చుకున్న భారీ మల్టీస్టారర్ ఆచార్యపై రకరకాల విశ్లేషణలు సాగుతున్నాయి. కొరటాలకు క్రియేటివ్ ఫ్రీడమ్ కొరవడడం వల్లనే అలా చినికి చినికి చాంతాడు అయ్యిందన్న గుసగుసలు వైరల్ అయ్యాయి. మొహమాటానికి పోవడం వల్లనే ఇదంతా అంటూ ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది.ఇకపోతే బాలీవుడ్ లో ఇంచుమించు కింగ్ ఖాన్ షారూక్ కూడా ఇలానే చేస్తున్నాడంటూ ఇప్పుడు ఒక లీక్ బయటికి వచ్చింది. అట్లీ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం విషయంలో ఖాన్ ఫింగరింగ్ హాట్ టాపిక్ గా మారింది. ఈ మూవీ స్క్రిప్ట్ కోసం అట్లీ చాలా కాలం వర్క్ చేసాడు. కానీ ఖాన్ కి అది పూర్తిగా నచ్చలేదు. అతడు చాలా మార్పులు సూచించాడు. అంతేకాదు.. ఇప్పుడు ఫ్రెండ్లీగా డైరెక్షన్ కూడా చేసేస్తున్నాడనేది తాజా గుసగుస. ఆ మేరకు ప్రముఖ బాలీవుడ్ మీడియా వెలువరించిన కథనం వేడెక్కిస్తోంది.ఈ సినిమాకి ఇంకా టైటిల్ ని నిర్ణయించలేదు. కానీ దోస్త్ అనే టైటిల్ ప్రచారంలోకి వచ్చింది. ఇప్పటికే సినిమాలోని కొంత భాగాన్ని చిత్రీకరించారు. ఇటీవలే ఓ మేజర్ షెడ్యూల్ మొదలైంది. కానీ స్క్రిప్టులో కీలక మార్పులు జరిగాయి. అట్లీ ఒరిజినల్ స్క్రిప్ట్ ను షారుఖ్ చాలా వరకు మార్పులు చేర్పులు కోరినట్టు కూడా టాక్ వినిపిస్తోంది. స్క్రిప్టులో





షారుఖ్ ఖచ్చితంగా ఎవరూ ఊహించలేని కొన్ని అంశాలను జోడించారు. స్క్రిప్ట్ లో కొన్ని కోణాలను మార్చేశాడు. షారుఖ్ ప్రమేయంతో స్క్రిప్ట్ ఇప్పుడు చాలా భిన్నంగా మారింది అని ఒక లీక్ అందింది.షారుఖ్ కి నిజానికి డైరెక్షన్ లో పాసింగ్ ఇంట్రెస్ట్ కంటే ఎక్కువ. అతడు పూర్తిగా ఇన్వాల్వ్ అవుతున్నట్లు కూడా సోర్సెస్ వెల్లడిస్తున్నాయి. షారూక్ కేవలం ఘోస్ట్ డైరెక్టర్ కానే కాదు.. అతడే దోస్త్ కి దర్శకత్వం వహిస్తున్నారు అన్న గుసగుస ఇప్పుడు స్ప్రెడ్ అవుతోంది. అట్లీ ఇంకా యంగ్ బోయ్.. హిందీ చిత్రసీమకు కొత్తవాడు. అతను షారూఖ్ సలహాను అనుసరించడాన్ని ఆనందంగా ఫీలవుతున్నాడట.. మొత్తానికి కింగ్ ఖాన్ ఫింగరింగ్ అట్లీ సినిమాలో ఉందన్నది స్పష్టమవుతోంది.కింగ్ ఖాన్ ఎందుకిలా చేస్తున్నారు? అంటే.. అతడు గడిచిన ఐదేళ్లలో సరైన హిట్టు లేక డైలమాలో పడిపోయిన సంగతి తెలిసిందే. నెమ్మదిగా అన్ని డైలమాల నుంచి బయట పడేందుకు ఒక బంపర్ హిట్ కొట్టేందుకు రకరకాల మార్గాల్ని వెతుకుతున్నారు. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్టుగా అతడు తమిళ దర్శకుడు అట్లీతో భారీ కమర్షియల్ చిత్రానికి సంతకం చేసాడు. ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసుకుంటోంది.షారుఖ్ ఖాన్ నటించిన పఠాన్ ఇప్పటికే 2023 అతిపెద్ద విడుదలలలో ఒకటిగా ప్రచారం సాగుతోంది. నాలుగు సంవత్సరాల తర్వాత ఖాన్ నుంచి వస్తున్న చిత్రమిది. 2018లో జీరో విడుదలైంది. ఆ తర్వాత పఠాన్ తో లెక్కలు సరిచేయాలని పంతంతో ఉన్నాడు. షారుఖ్ తన స్నేహితుడు రాజ్ కుమార్ హిరాణీతో డుంకీని లైనప్ చేశాడు. అంతకు ముందే తమిళ దర్శకుడు అట్లీ కుమార్ హిందీ అరంగేట్రం చిత్రంలో కనిపించనున్నాడు. ఇంకా ఈ సినిమాకి టైటిల్ ఖరారు కావాల్సి ఉంది.ఇది ఏ ఇతర తమిళ చిత్రానికి రీమేక్ కాదు. ఇందులో షారుఖ్ తో పాటు హిందీలో అరంగేట్రానికి నయనతార సిద్ధంగా ఉంది. ప్రతిభావంతులైన ప్రియ మణి – సన్యా మల్హోత్రా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రానికి దోస్త్ అనే టైటిల్ ని పరిశీలిస్తున్నట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజా షెడ్యూల్ కి షారూక్ దర్శకత్వం వహిస్తున్నారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దర్శకుడి పనిలో వేలు పెడితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఆచార్య ప్రూవ్ చేసిందన్న గుసగుస నడుమ ఇప్పుడు షారూక్ కూడా అలా చేస్తున్నారా? అన్న కొత్త చర్చ మొదలైంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com